




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 223 | ది. 11-11-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 223 | Date : 11-11-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## ఎర్ర కోట దగ్గర భారీ పేలుడు..

**న్యూఢిల్లీ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ఎర్రకోట దగ్గర భారీ పేలుడు సంభవించింది. మెట్రో స్టేషన్ గేట్ నెంబర్ 1 దగ్గర పార్కింగ్ చేసిన కారులో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం అందుతోంది. మరోవైపు పేలుడు కారణంగా పరిసరాల్లో ఉన్న కార్లకు మంటలు అంటుకోగా.. సమీపంలోని పలు దుకాణాలు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరింజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్, ఫోరెన్సిక్ సిబ్బంది కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సంఘటన స్థలంలో ఆధారాలను సేకరిస్తున్నారు. పేలుడు జరిగిన ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

### రోడ్డు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ఆందోళన..

## ఏపీ సర్కారుకు నోటీసులు




**న్యూఢిల్లీ ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై జరగుతోన్న రోడ్డు ప్రమాదాలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, రోడ్డు వెంట ఉన్న పర్మీషన్ లేని దాబాలు, అధ్వన్నంగా రోడ్ల నిర్వహణతోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జరుగుతున్నాయని జస్టిస్ జేకే. మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం పేర్కొంది. కాగా, ఇవాళ ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలోని జాతీయ రహదారులపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను సుప్రీంకోర్టు సుమోటో గా విచారణ చేపట్టింది. ఈ రెండు రాష్ట్రాల హైవేల ప్రమాద ఘటనలపై నివేదిక సమర్పించాలని ఎన్‌హెచ్ఏఐ, కేంద్ర రవాణా శాఖతో పాటు ఆంధ్రప్రదేశ్ , రాజస్థాన్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. రహదారులపై అనుమతి లేకుండా ఎన్ని దాబాలు ఉన్నాయో వెంటనే సమగ్రంగా సర్వే చేయాలని, రోడ్డు నియమ నిబంధనలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. అదేవిధంగా రోడ్ల నిర్వహణలో కాంట్రాక్టర్లు తగిన ప్రమాణాలు పాటించారో లేదో వెల్లడించాలని పేర్కొంది. కాగా రాజస్థాన్‌లోని ఫాలోడీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో 18 మంది, శ్రీకాకుళంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే.

## విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి ఎకనామిక్ మాస్టర్ ప్లాన్

- క్లస్టర్లుగా ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల అభివృద్ధికి బ్లూ ప్రింట్
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, నవంబర్ 10 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం అవసరమైన పాలసీలను రూపొందించాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, ఆర్థిక, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటక, ఐటీ , మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయ, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ ప్రాంతం రాష్ట్రానికి గ్రోత్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న వివిధ జిల్లాలను విశాఖ ఎకనామిక్ రీజియన్ గా అభివృద్ధి చేసే విషయంలో స్థానికంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, ప్రజల జీవన ప్రమాణాలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించిన ఎకనామిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా వీఈఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్ గా మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పోర్టుల ద్వారా కార్గో హ్యాండ్లింగ్ తో పెద్ద ఎత్తున లావాదేవీలు జరగాల్సి ఉందని అన్నారు. శ్రీకాకుళం మూలపేట పోర్టు నుంచి రీజియన్ లోని కాకినాడ పోర్టు వరకూ హింటర్ ల్యాండ్ లోని చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్ లాంటి ప్రాంతాలకు చెందిన కార్గోను కూడా రవాణా జరిగేలా చూడాలని సూచించారు. మూలపేట పోర్టు నుంచి దుగరాజపట్నం పోర్టు వరకూ షిప్ బిల్డింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చర్యలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలను కలుపుతున్న ఏపీ ఇక ఈస్ట్ వెస్ట్ కారిడార్ గానూ మారాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 12-15 మాన్యుఫాక్చరింగ్ నోడ్స్ కలిగిన ప్రాంతంగా విశాఖ ఎకనామిక్ రీజియన్ మారుతుందని అన్నారు. ప్రత్యేకించి ఈ రీజియన్ లో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. విశాఖ లాంటి ప్రాంతాలు నెక్స్ జెన్ ఐటీ డేటా సెంటర్ , ఏఐ ఇన్నోవేషన్ మారుతున్నాయని .. ఈ రీజియన్ లోని ఇతర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ హెల్త్ కేర్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. అలాగే ప్రణాళికా బద్ధంగా పట్టణీకరణ- హౌసింగ్ ప్రాజెక్టులు రావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్లమ్ క్లస్టర్ రీడెవలప్మెంట్ కోసం ప్రత్యేకంగా విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సుస్థిరాభివృద్ధికి దీపస్థంభంగా విశాఖ రీజియన్ ..** విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాంతంలో 100 నుంచి 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రకటించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా 15 బిలియన్ డాలర్ల మేర, ప్రైవేటు కార్పోరేట్లు, సంస్థల ద్వారా 85 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ ప్రాంతంలోని పోర్టులను రైల్వే లైన్లతో అనుసంధానం చేయనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే ఈ మార్గంలో రైల్వే మార్గాలు నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందని అన్నారు. ఈ జిల్లాల్లో వచ్చే ప్రాజెక్టులను క్లస్టర్ అప్రోచ్ తో ప్రాజెక్టులను గుర్తించి అభివృద్ధి చేయాలని ఆయా శాఖల అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్టేట్ హెల్త్ కేర్ పాలసీతో మెడికల్ టూరిజంను లింక్ చేయాలని సూచనలు చేశారు. ఇదే తరహాలో వివిధ పాలసీలను ఆయా ప్రాజెక్టులకు అనుసంధానించాలన్నారు. మరోవైపు సీఎం అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మంత్రులను ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- కేబినెట్ సమావేశంలో మంత్రులను అభినందించిన సీఎం చంద్రబాబు
- మొంథా తుఫాను సమయంలో మంత్రుల పనితీరుపై ప్రశంసలు
- క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను వేగవంతం చేశారన్న సీఎం




**అమరావతి,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యలపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా తుపాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి, ప్రజలకు అండగా నిలిచిన మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అందరి సమష్టి కృషితోనే పెను నష్టాన్ని నివారించగలిగామని ఆయన ప్రశంసించారు. మొంథా తుపాను సమయంలో ప్రతి మంత్రి తమకు కేటాయించిన ప్రాంతాల్లోనే ఉండి, సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించడం వల్ల ప్రజలకు వేగంగా సేవలు అందాయని సీఎం పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక కార్యక్రమాలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు. ఈ సమష్టి కృషే మంచి ఫలితాలను ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో టెక్నాలజీ వినియోగంపై కూడా చంద్రబాబు మాట్లాడారు. ఆర్టీజీ (రియల్-టైమ్ గవర్నెన్స్) సెంటర్ ద్వారా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని వివరించారు. మంత్రులు, అధికారులు ఒక బృందంగా (టీం స్పిరిట్‌తో) పనిచేయడం తాను ప్రత్యక్షంగా గమనించానని, వారి కష్టానికి అభినందనలు అని చంద్రబాబు పేర్కొన్నారు.

## విశాఖ సీఐఐ సదస్సు రాష్ట్ర యువత బంగారు భవితకు వేదిక

- సీఐఐ సదస్సు ద్వారా 410 ఒప్పందాలు, రూ. 9.76 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.48 లక్షల ఉద్యోగాలు
- ఈ పెట్టుబడుల సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ కృషి అనిర్వచనీయం
- విశాఖ సీఐఐ సదస్సు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది
- విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి,నవంబర్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ అవిశ్రాంత కృషి చేస్తున్నారని విశాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.....ఈ నెల 14,15 తేదీల్లో విశాఖలో జరగనున్న సీఐఐ సదస్సు రాష్ట్ర యువత బంగారు భవితకు వేదిక కానుంది.ఈ సదస్సు ద్వారా 410 ఒప్పందాలు, రూ. 9.76 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.48 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఈ సీఐఐ సదస్సులో 112 పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు చేయబోతున్నాం. సదస్సుకు 45 దేశాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు, 200 మంది భారత అగ్రశ్రేణి సంస్థల సీఈవోలు, పలువురు కేంద్ర మంత్రులు హాజరవుతారు. ఈ సదస్సులో భాగంగా 48 కీలక సెషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, హ్యాకథాన్, బిజిన్ సెస్ టూ గవర్నమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి తెలిపారు. .విశాఖ సీఐఐ సదస్సు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ సదస్సును రాష్ట్రంలోని ప్రజలు, విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుంగాణంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## అపారనష్టం...ఆదుకోవాలి మీరు

- రూ.6384 కోట్ల నష్టం వాటిల్లింది
- రూ.901 కోట్ల తక్షణ సాయం చేయండి
- కేంద్ర బృందాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- మొంథా తుపాను నష్టంపై ఆర్టీజీఎస్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్





**అమరావతి,నవంబర్ 10 (వార్తాప్రభ) :** మొంథా తుపాను రాష్ట్రంలో అంచనాలకు మించి అపార నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వం ఉదారత చూపి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరింది. మొంథా తుపాను వల్ల రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని, రూ.901.4 కోట్లు తక్షణ సాయం చేసి ఆదకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మొంథా తుపాన్ వల్ల వాటిల్లిన నష్టం మదింపు వేయడానికి కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ పాసుమీబసు, కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె. పొన్నుస్వామీల నేతృత్వంలోని 8 మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందం సోమవారం ముందుగా అమరావతిలోని సచివాలయానికి వచ్చింది. ఈ బృందానికి సచివాలయంలోని ఆర్టీజీఎస్ లో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మొంథా తుపాను కలిగించిన నష్టం గురించి రెవెన్యూ శాఖ చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి , ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొంథా తుపాన్ రాష్ట్రంలోని 24 జిల్లాల్లో విధ్వంసం సృష్టించిందని తెలిపారు. అంచనాలకు మించిన అపార నష్టం కలిగించిందని జయలక్ష్మి చెప్పారు. వ్యవసాయరంగానికి మొంథా తుపాను తీవ్ర నష్టం కలిగించిందన్నారు. కోత దశకు వచ్చిన పంటలను తుపాను ముంచెత్తిందని దానివల్ల రైతులకు జీవనాధారమైన పంటలు నీట మునిగిపోయి కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. 1.61 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అలాగే 6,250 హెక్టార్లలో ఉద్యానవన పంటలు , 17.72 హెక్టార్లలో మల్బరీ తోటలకూ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ తుపాన్ కారణంగా మత్స్యకారులు కూడా బాగా దెబ్బతిన్నారన్నారు. 3063 హెక్టార్లలో చేపల చెరువులు ధ్వంసమయ్యాయని వివరించారు. తుపాను కారణంగా 4,566 ఇళ్లు దెబ్బతిన్నాయని, 1853 పాఠశాలలకు కూడా నష్టం వాటిల్లిందని వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి 4,794 కిలోమీటర్ల రోడ్లు, 311 వంతెనలు, కల్వర్టు దెబ్బతిన్నయాన్నారు. జలవనరుల శాఖకు సంబంధించి 3437 మైనర్ ఇరిగేషన్ పనులు, 2417 మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ వర్షాల వల్ల 58 అర్బన్ లోకల్ బాడీస్‌కు కూడా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ విపత్తు కలిగించిన విధ్వంసం నుంచి బాధితులు కోలుకోవడానికి కేంద్ర ఉదారంగా వ్యవహరించాలని కోరారు. తుపానుకు సర్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధితులు మళ్లీ కోలుకోవడానికి కేంద్రం అందించే సహాయం, సహకారం ఎంతో కీలకమని అన్నారు.

## ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి, నవంబర్ 10 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీ ఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపాదనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీని వల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందు వల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుందని చెప్పారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలు వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగ్గకుండా ఉండేలా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణత్మక ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశించారు.

## మీడియా రిలేషన్స్ పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారధి

- 2026-2027 రెండేళ్ళ కాలానికి అక్రిడిటేషన్లు జారీ
- మీడియా సంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానం



**అమరావతి,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-2027 రెండేళ్ళ కాలపరిమితితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమవారం సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి లాంచనంగా ప్రారంభించారు. ఈమేరకు ఏపి సచివాలయం ప్రచార విభాగంలో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్ తోకలిసి ప్రారంభించారు.గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో రానున్న 2026-2027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది.రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవచ్చును.ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవచ్చును.ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

## వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదాం - కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్




**గుంటూరు, నవంబర్ 10 (వార్తాప్రభ) :** వర్షపు నీటిని ఒడిసి పడదాం.. జీవనాధారం పెంచుదాం అని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు. వాటర్ షెడ్ మహోత్సవ్ పై రెండు రోజుల జాతీయ సదస్సు గుంటూరు వెల్కమ్ గ్రాండ్ హోటల్లో సోమవారం ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులో మూడవ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి విజన్ తో ఆ పథకాలను చక్కగా ఉపయోగించుకుని దేశంలోనే ఆదర్శంగా ఉండాలని, ముందు వరసలో నిలబడాలనే ఆశయంతో అడుగులు వేస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి మన రాష్ట్రం, మన ప్రాంతం నుండి మంచి భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నానని తెలిపారు. జూలై నుండి సెప్టెంబర్ వరకు మంచి వర్షాలు కురుస్తాయని, ఆ వర్షపు నీటిని ఒడిసి పట్టి అభివృద్ధికి, జీవనోపాధికి అడుగులు వేయాలని పేర్కొన్నారు. ప్రతి ఏడాది 1700 క్యూబిక్ మీటర్ల నీటి అవసరం ఉందని గుర్తించడం జరిగిందని, అంతకంటే తక్కువ నీరు ఉంటే నీటి కొరతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. నీటి భద్రత - జాతీయ భద్రతగా ప్రధాని పరిగణిస్తున్నారని తెలిపారు. ఇందుకుగాను వాటర్ షెడ్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోవడం వల్ల వివిధ రంగాల్లో ఆరు రెట్ల ఉత్పాదకత సాధించవచ్చని చెప్పారు. రెండు, మూడు పంటలు వేసుకునే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కనీసం మూడు మీటర్ల పెరుగుదల ఉంటుందని అన్నారు. 2021 నుంచి 26 సంవత్సరం వరకు వాటర్ షెడ్ 2.0ను రూ.13 వేల కోట్లతో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సమీకృత విధానంలో చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు మేథో మదనం జరగాల్సిన అవసరం ఉందని వివరించారు. శాఖల మధ్య సమన్వయం, సహకారం అవసరమని, అలా కాకపోతే అమలులో జాప్యం జరిగే అవకాశాలు ఉంటాయని చెప్పారు.

# పరిష్కారమైన తుమ్మలపాలెం గ్రామ సమస్య



**పెడన,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుమ్మలపాలెం గ్రామస్థులు డ్రైనేజీ మీద ఉన్న తూములు తుఫాన్ కారణంగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ జనసేన నాయకులు విక్కృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) దృష్టికి తీసుకువెళ్లారు. కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు జనసేన నాయకులు విక్కృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) తమ సొంత నిధులతో తూముల మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని తుమ్మలపాలెం జనసేన నాయకులు కోడె అయ్యప్ప పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు రాకపోకలకు అంతరాయం తొలగిపోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నాయకులు



**విస్సన్నపేట,నవంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైసిపి నాయకులు నందిపాం వెంకయ్య ధర్మపత్ని మౌనిక అకాల మరణం చెందటంతో పట్టణ వైసిపి అధ్యక్షుడు నెక్కలపు వెంకట కుటుంబరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గద్దల మల్లయ్య, కొప్షన్ నెంబర్ దస్తగిరి, వైసీపీ నాయకులు మేకల రవి, చందా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులను పరామర్శించిన ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్



**విస్సన్నపేట,నవంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలు గురించి ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ ములుగుల ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లను కలిసి వారికి అందుతున్న సదుపాయాలను మరియు ఓపి సమాచారం తెలుసుకున్నారు.

# ఆకులమన్నాడు లో ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం



**పెడన,నవంబర్ 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం లోని ఆకులమన్నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు గల రైతు సేవ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ చైర్ పర్సన్ ఎజ్జు శివాజీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యమును సేవా కేంద్రంలో విక్రయించి తగిన మద్దతు ధర పొందాలన్నారు. 75కేజీ 1777 రూపాయలు కామన్ రకం 1792 గ్రేడ్ రకం మార్దతు ధర ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోరైతు సేవాకేంద్రం సిబ్బంది పిఏసిఎస్ సెక్రటరీ పెన్నేరు రామకృష్ణ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి కన్నయ్య శ్రీనివాసులు యాదవ్, శ్రీమతి శశికళ యాదవ దంపతులను వారి స్వగృహం శ్రీవారి పాదం వద్ద సత్కరిస్తున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీనియర్ శాసనసభ్యులు మరియు మాజీ శాసనమండలి సభ్యులు ప్రస్తుత టీడీపీ బోర్డు సీనియర్ మెంబర్ జంగా కృష్ణమూర్తి యాదవ్ సత్కరిస్తున్న చిత్రం

**–బెంగళూరు,నవంబర్ 10 (వార్తాప్రభ) :**

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

● రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ● ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్





**రామచంద్రపురం/ద్రాక్షారామ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. సోమవారం ద్రాక్షారామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దీనికిగాను రామచంద్రపురం నియోజవర్గంలో 62 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వీటిలో రామచంద్రపురం మండలంలో 21, కె గంగవరం మండలంలో 19, కాజులూరు మండలంలో 22 ఉన్నాయన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తూనే పంటకు తగ్గ గిట్టుబాటు ధర కల్పిస్తున్నామని వెల్లడించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ 2025– 26 ఖరీఫ్ కు సంబంధించి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు సేకరణ లక్ష్యంగా రైతు సేవా కేంద్రాలు కృషి చేస్తా యన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్కు రూ. 2,389/– సాధారణ రకానికి రూ. 2,369/– గా ప్రభుత్వం ధర నిర్ణయించిందన్నారు. రైతులకు ఇతరత్రా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 83094 32487,94416 92275 నెంబర్ల కు, టోల్ ఫ్రీ నెంబర్ 1967 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చును అన్నారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులను, మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా రైతు సేవ కేంద్రాల్లో అమ్మకాలు చేసుకోవాలని రైతులకు సూచించారు. అన్నదాతలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ బి నాగ కుమార్ , ఏఈ మణిదీప్, ఏఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, ద్రాక్షారామం పిఏసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శీను బాబు, ఏఎంసీ డైరెక్టర్లు, కూటమి పార్టీ నాయకులు పెంకే సాంబశివరావు, సంపత్ సత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు. తొలుత రైతుల సౌకర్యార్థం ముద్రించిన కరపత్రాలను వాసంశెట్టి సత్యం, అధికారుల చేతుల మీదుగా విడుదల చేశారు.

# పెడన నియోజకవర్గం కు దాళ్వా మంజూరు అవసరం వుంది

**–మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేద వ్యాస్**



**పెడన,నవంబర్ 10 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో రెండో పంట సాగు చేసుకునేందుకు ప్రభుత్వంతో చర్చిస్తానని మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ చెప్పారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలో తీర ప్రాంత భూమి ఎక్కువగా ఉన్నందున అపరాలు పండే అవకాశం తక్కువగా ఉందని అన్నారు. ప్రధానంగా బంటుమిల్లి కాలువ కింద సాగయ్యే కృత్తివెన్ను బంటుమిల్లి మండలాలకు తప్పనిసరిగా దాళ్వా మంజూరు చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే రామరాజు ఛానల్ పరిధిలో కూడా కొంతవరకు రెండో పంట అవసరం ఉందని చెప్పారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం కోతలు జరుగుతున్నందున రెండవ పంట విషయంపై త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కూడా ఈ విషయంలో అనుకూలంగా వున్నారని తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సత్వరమే నిర్ణయం తీసుకునేందుకు త్వరగా జిల్లాస్థాయి ఇరిగేషన్ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే కొలికిపూడి ఎంపీ కేసినేని చిన్ని ఎపిసోడ్ పై మండిపడ్డ స్వామి దాస్



**తిరువూరు,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ వీటన్ని మర్చిపోయారు 16 మాసాలుగా ప్రజల గమనిస్తూ ఉన్నారు శాసనసభ్యుడు పార్లమెంటు సభ్యుడు ఒక వింత నియోజకవర్గంగా మార్చేశారు కట్లేరు బ్రిడ్జి బ్రిడ్జిసమస్యను వదిలేసారు చింతలపూడి ఎత్తిపోతల పథకం పట్టించుకోవటం లేదు ఎమ్మెల్యే ఎంపీ పెద్ద ఎత్తున కొట్టుకుంటున్నారు విషయం ఏమిటంటే జగన్మోహన్ రెడ్డి గారు చెబుతూ ఉంటారు డి బి పి అంటే డైరెక్ట్ గామనీ ట్రాన్స్ఫర్ చేయటం వీలు అట్లా కాదు దోచుకో దాచుకో పంచుకో మొన్న చూస్తే సామాన్యమైన ఆరోపణ కాదు ఇసుక మాఫియా కి సంబంధించి వలసపల్లి సాయికిరణ్ అనే వ్యక్తి రేషన్ మాఫియా కు సంబంధించి సాయిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మూడు రాజధానులు వ్యతిరేకంగా వారికి అనుకూలంగా మాట్లాడిన వ్యక్తి ఎంపీ ఆఫీసు నుంచి గురునాథం అనే వ్యక్తి పనిచేస్తున్నారని శాసనసభ్యులుపనిచేస్తున్నార ఆరోపణలు చేశారు అంతేకాదు సంతలో పశువుల్లాగా వైయస్సార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింబల్ పై గెలిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కొనటానికి రేషన్ మాఫియా డాన్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వద్ద నుండి డబ్బులు తీసుకొని కొనుగోలు చేసామని బహిరంగంగా ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు చెప్పారు ఇది సామాన్యమైన విషయము కాదు దీనిని హైకోర్టు గాని సిబిఐ సుమోటాగా తీసుకొని విచారణ జరపాలి ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస డైరెక్ట్ గా ఐదు కోట్ల రూపాయలు ఎంపీ చిన్నికి ఇచ్చినట్లుగా బ్యాంక్ స్టేట్మెంట్లు చూపించారు మీ పార్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకొని నిగ్గు తేర్చాలని స్వామి దాస్ డిమాండ్ చేశారు

# పిన్నమనేని పురస్కారాలు ప్రభుత్వ విద్యారంగానికి గర్వకారణం

**–ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ**



**విజయవాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ గా శాసనసభ్యునిగా మూడు దశాబ్దాల పాటు కృష్ణాజిల్లా, సర్వతోముఖాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ పిన్నమనేని కోటేశ్వరరావు పేరుతో డెమొక్రటిక్ పి ఆర్ టి యు వారు రూపొందించిన అవార్డు ప్రభుత్వ విద్యా రంగానికి గర్వకారణంగా నిలబడనుందని వారి నిస్వార్థ ప్రజా జీవితం ఈనాటి తరం లో అందరికీ ఆదర్శప్రాయం అని కృష్ణా గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. డెమొక్రటిక్ పి ఆర్ టి యు జాతీయ ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో పిన్నమనేని ప్రతిభ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఉపాధ్యాయ వర్గాలకు ఎనలేని సేవలందించి ఉపాధ్యాయ బంధుగా పేరుందిన పిన్నమనేని కోటేశ్వరరావు పేరుతో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు పిన్నమనేని కోటేశ్వరరావు ప్రతిభ అవార్డులు ఏర్పాటు చేయడం ఉపాధ్యాయులను ప్రోత్సాహించటము సముచితమని ఇటువంటి స్ఫూర్తివంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను ని వారి కార్యవర్గాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని ఆలపాటి తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన స్వర్గీయ పిన్నమనేని కోటేశ్వరరావు కుమారుడు మాజీ మంత్రి పిన్నమ నేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా పరిషత్ మండల పరిషత్ ఉపాధ్యాయులకు ఒకటవ తేదీ న జీతాలు చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టింది పిన్నమనేని కోటేశ్వరరావు అనే కొనియాడారు. సభాధ్యక్షులు రాష్ట్ర సంఘ అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యాయుల హృదయాలలో పిన్నమనేని చెరగని ముద్రలు వేసారని వారి గౌరవార్థం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పిన్నమనేని విద్యా పురస్కారాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో 2025 ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల లో నూరు శాతం ఫలితాలు సాధించి న ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మొత్తం 142 మందికి పిన్నమనేని ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్ లలిత మోహన్ టీచర్స్ గిల్డ్ మాజీ కార్యదర్శి వాసిరెడ్డి వెంకటేశ్వరరావు. డెమొక్రటిక్ పి ఆర్ టి యు నాయకులు పి వెంకటేశ్వరరావు జీవీఎస్ పెరుమాళ్ళు, పి. నాగరాజు, కోట సుందర్ రావు, అర్చన శ్రీనివాస్, డి. సత్యనారాయణ, వివిధ మండలాల బాధ్యులు, కార్య కర్తలు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# వర్షాకాలం బతికున్న వారి బాధలు వర్ణనాతీతం

**విస్సన్నపేట,నవంబర్ 10 (వార్తాప్రభ) :** వందేళ్ళ చరిత్ర కలిగిన విస్సన్నపేట వీరేశలింగం హిందూ స్మశాన వాటిక నేటికీ మౌలిక వసతులు లేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతోంది. హిందూ సాంప్రదాయాలకు అనుగుణంగా అస్థికల బాక్స్ లేకపోవడంతో పాటు కర్మల భవనం వర్షాకాలం అనువుగా ఉండదని ఉన్నా లేనట్లేనని సర్వత్రా అనుకుంటున్నారు. వర్షాలు పడే సమయంలో శవ దహన కార్యక్రమ ప్రక్రియ కత్తి మీద సాము వంటిదేనని దహన షెడ్డు కు పైరేకులు లేకపోవడంతో చనిపోయిన వారి బంధువులకు నరకప్రాయంగా ఉంటుందని తెలుస్తోంది. మౌలిక వసతులు కల్పించాలని సర్వత్ర కోరుతున్నారు.



# మొక్కలు మానవాళికి జీవ నాడులు







**గుంటూరు,నవంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి ఎస్ కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో చల్లావారి పాలెం గ్రామం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం లో భాగంగా ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి తిరుపతి రెడ్డి ( ఎన్విరాన్మెంట్ నోడల్ అధికారి ) విచ్చేశారు. వీరు మాట్లాడుతూ ప్రతి మానవ జాతి మనుగడకు మొక్కలు జీవ నాడులని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షణ చర్యలు చేయాలని,ముందు తరాల వారికి మనం ఇచ్చేటువంటి ఆస్తులు మంచి వృక్షాలని చెప్పారు. తరవాత విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఆరుదల సాంబ శివరావు, పాఠశాల అధ్యాపకులు జెవియర్ బాబు, ఎన్ ఎస్ ఎస్ వాలెంటర్స్ గ్రూప్ లీడర్స్ కె కోటేశ్వరరావు, కె విన్సీ, ఎస్ కె మస్తాన్,ఎస్ కె నాజ్నీ, ఎస్ సాయి జ్యోతి జి స్నేహ లత, జి శృతి మరియు 50 మంది వాలెంటర్స్ పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాలెంటీర్స్ ని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్ ,సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందనలు తెలియచేశారు

# 12తేదీ ర్యాలీ విజయవంతం చేయండి

**-వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



**రౌతులపూడి,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రత్తిపాడులో ఈ నెల 12వ తేదీన నిర్వహించే ర్యాలీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో–ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. రౌతులపూడిలో ఆపార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ తలపెట్టనున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ పోస్టరును గిరిబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమారి,మండల పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, చింతకాయల సత్యనారాయణ,గొల్లు చిన్న దివానం, సాంబ వాసిరెడ్డి భాస్కర్ బాబు పాల్గొన్నారు.

# రూ. 4.67 లక్షలతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు




**తోట్లవల్లూరు,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తోట్లవల్లూరు సర్పంచ్ పెనుమత్స రాధిక తెలియజేశారు. గ్రామంలో ప్రజల ఇబ్బందులను అనుసరించి పలుచోట్ల గ్రామపంచాయతీ నిధులు రూ. 4.67 లక్షలతో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. రజక పేటలో విద్యుత్ స్తంభం ఏర్పాటు పనులను సోమవారం రాధిక ప్రారంభించారు. రజక పేట, మల్కాపురం అంగన్వాడీ కేంద్రంతోపాటు గ్రామంలోని పలు ప్రదేశాలలో కొత్తగా విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలియజేశారు. మాజీ వైస్ ఎంపీపీ పిఎస్ కోటేశ్వరరావు, చాగంటిపాటి శంకర్, ఓగిరాల గణేష్, వల్లూరు రాంబాబు, వల్లూరు నాగేశ్వరరావు, నీలపు సురేంద్రబాబు, వల్లూరు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బుష్ కటింగ్ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

**–సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు**



**విస్సన్నపేట,నవంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వీరేశలింగం హిందూ స్మశాన వాటిక తో పాటు గ్రామంలో మిగిలిన స్మశాన వాటికల అభివృద్ధి కొరకు శ్రీకారం చుట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అన్నారు. స్మశాన వాటిక ఆక్రమణలు లేకుండా చూస్తామని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరీమా కోటేశ్వరరావు నక్క త్రివేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో వసతులు కరువు

**బెడ్లు లేవు..ఫ్యాన్లు పనిచేయవు**
**టాయిలెట్ గదులు దుర్వాసన**
**వార్డెన్‌కి పలు సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం**
**లబోదిబోమంటున్న కాలేజ్ హాస్టల్ స్కూల్ హాస్టల్ పిల్లలు**



**తొర్రూరు నవంబర్ 10(వార్తా ప్రభ)**తొర్రూర్‌పట్టణం కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ కాలేజ్ హాస్టల్ , స్కూల్ హాస్టల్ వసతి గృహం దయనీయ స్థితిలో ఉంది. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఈ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహం అన్న పేరు మాత్రమే మిగిలింది. వాస్తవానికి మాత్రం అక్కడ వసతుల్లేవు,విద్యార్థులు చదువుకోవడానికి, నివసించడానికి అనుకూలమైన వాతావరణం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు బయటికి చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. హాస్టల్ వార్డెన్స్ మాత్రం కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా పనిచేయడం చర్చనీయాంశంగా మారింది. కాలేజ్ హాస్టల్ వార్డెన్ ఎవరైనా ప్రశ్నిస్తే ఏం చేసుకుంటారు ఏం రాసుకుంటారో రాసుకోండి అంటూ సమాధానం చెప్పడంతో హాస్యాస్పదంగా మారింది. హాస్టల్లో వార్డెన్ స్థానికంగా లేకపోవడంతో విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు లోన్ అవుతూ సిగిరెట్ గుట్కా లాంటి మత్తు పదార్థాలను కాలేజ్ హాస్టల్ లో వినియోగించడం కళ్ళకు కట్టినట్టు కనిపించడం వార్డెన్ యొక్క పని తీరుకు నిదర్శనమని తోటి విద్యార్థులు నివ్వరపోతున్నారు. విద్యార్థులకు రోజు స్నాక్స్ ఇవ్వాల్సి ఉండగా ఎప్పుడో తన ఇష్టానుసారంగా వస్తూ తన ఇష్టం వచ్చినప్పుడు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు చెప్పుకొస్తున్నారు. అదేవిధంగా హాస్టల్ గదుల్లో బెడ్లు లేక ఇబ్బంది పడుతూ విద్యార్థులు నిద్రిస్తున్నారు. లైట్లు పనిచేయక రాత్రివేళ చీకటిలోనే పాఠాలు చదవాల్సి వస్తోంది. ఫ్యాన్లు పనిచేయక ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. కొన్ని ఫ్యాన్లు పూర్తిగా పాడైపోయినా, మరికొన్ని పనిచేయక కేవలం ఊడిపోయిన రెక్కలతో వేలాడుతున్నాయి. గదుల తలుపులు పాడైపోవడంతో దోమలు, పాములు, ఎలుకలు స్వేచ్ఛగా తిరుగుతున్నాయని వారు చెబుతున్నారు. అంతేకాదు, హాస్టల్‌లోని బాత్రూమ్‌లు, టాయిలెట్‌ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. నీటి సరఫరా లేక స్నానం చేయడానికి, టాయిలెట్ ఉపయోగించడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుభ్రత లేక దుర్వాసనతో వాతావరణం అసహనంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులపై విద్యార్థులు పలుమార్లు హాస్టల్ వార్డెన్‌కి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. మేము హాస్టల్‌లో చదువుకోవడానికి వచ్చాం కానీ ఇక్కడ జీవించడమే కష్ట మారిందని. సమస్యలు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు అని విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాస్టల్ పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు మంజూరవుతున్నయ లేదా..? అయితే వాటి వినియోగం ఎక్కడ జరుగుతోందో ప్రజలకు సందేహంగా మారిందని వ్యాఖ్యానిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వార్డెన్ల నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు..

***అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి.***
***మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి..***
***జగిత్యాల ఇందిరా భవన్లో అందెశ్రీ మృతికి ఘన నివాళులు..***



**జగిత్యాల, ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటని,అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనఅందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగామాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూఅందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయిన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా, సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారన్నారు.అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రీయా గీతంగా ప్రకటించారు.అందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయిందన్నారు.అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.

# కార్తీక మాసంలో కుటుంబ సభ్యులతో వన భోజనాలు

- **అగర్వాల్ సమాజ్ మహారాజా అగ్రసేన్ మార్గ్ శాఖ దివాళీ మిలన్**
- **ఘనంగా అన్నకూట్ ప్రసాద్ కార్యక్రమం**





**హైదరాబాద్ ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కార్తీక మాసంలో కుటుంబ సభ్యులతో వన భోజనాలు చేయడం అనాదిగా వస్తోందని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా అన్నారు అగర్వాల్ సమాజ్ మహారాజా అగ్రసేన్ మార్గ్ శాఖ దివాళీ మిలన్, అన్నకూట్ ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు. ప్రచార ప్రసార కన్వీనర్ ముకుంద్ లాల్ అగర్వాల్ ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. బంజారా హిల్స్‌లోని గోల్డెన్ టెంపుల్, స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించినట్లు తెలిపారు. ఆ తర్వాత శాఖ సభ్యులందరూ దివాళీ మిలన్ జరుపుకుని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమం రఘునాథ్ మల్ నరేంద్ర కుమార్ సభాగృహంలో జరిగింది. ?ఈ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షులు రూపేష్ కుమార్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాస్ కుమార్ కేషన్, సహ మంత్రి శ్రీమతి సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, సలహాదారులు బద్రీవిశాల్ బన్సల్, చంద్రకాంత్ అగర్వాల్, మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ కుమార్ సంఘీ, ఐ.ఏ.ఎస్ అధికారి సతీష్ చంద్ అగర్వాల్, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి వినోద్ అగర్వాల్, అగ్రసేన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గోపాల్ చంద్ అగర్వాల్, చైర్మన్ నరేంద్ర కుమార్ గోయల్, సహమంత్రి మనోజ్ కుమార్ అగర్వాల్, కోశాధికారి బజరంగ్ ప్రసాద్ గుప్తా, శ్రీ కృష్ణ గోసేవా మండల్ ఉపాధ్యక్షులు బజరంగ్ లాల్ శర్మ, అఖిల భారతీయ వైశ్య సమ్మేళన్ మంత్రి గోపాల్ మోర్, మహేష్ బ్యాంక్ చైర్మన్ రమేష్ కుమార్ బంగ్, వైస్ చైర్మన్ సి.ఏ. మురళీ మనోహర్ పలోడ్, బ్యాంక్ ఇతర డైరెక్టర్లు గోవింద్ నారాయణ్ రాఠీ, దేవేంద్ర ఝువార్ తదితరులు పాల్గొన్నారు.మహేష్ బ్యాంక్ రాబోయే ఎన్నికల్లో వ్యవస్థాపక ప్యానెల్‌కు చెందిన అభ్యర్థులందరూ శాఖ అధ్యక్షులు మున్నా లాల్ అగర్వాల్, ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ అగర్వాల్, గౌరవ మంత్రి సుభాష్ కుమార్ అగర్వాల్, సహ మంత్రి అజయ్ కుమార్ దోచానియా, కేంద్ర కమిటీ సభ్యులు రాజేంద్ర కుమార్ అగర్వాల్, సమాజ్ వెస్ట్ జోన్ కోఆర్డినేటర్ ముకుంద్ లాల్ అగర్వాల్, సలహాదారులు సురేష్ కుమార్ అగర్వాల్, సురేంద్ర కుమార్ అగర్వాల్, విఠల్ దాస్ అగర్వాల్, మన్నారాం అగర్వాల్, కార్యక్రమ కన్వీనర్ భరత్ కుమార్ సోంథాలియా, కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ అగర్వాల్, అరుణ్ కుమార్ గుప్తా, మురళీధర్ సోంథాలియా, సురేష్ కుమార్ అగర్వాల్, ప్రవీణ్ గుప్తా, ప్రవీణ్ కుమార్ అగర్వాల్, అతిథులు గోపాల్ బల్దేవా, రతన్ గుప్తా, అజయ్ అగర్వాల్, శివ శంకర్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుభాష్ కుమార్ అగర్వాల్, అనురాగ్ సింఘానియా, అనూప్ అగర్వాల్, శాఖ సభ్యులు అశోక్ చంద్ అగర్వాల్, ప్రకాశ్ చంద్ అగర్వాల్, బాబులాల్ కేడియా, వినోద్ అగర్వాల్, గులాబ్ చంద్, ఈశ్వర్ లాల్ అగర్వాల్, మహేంద్ర కుమార్ అగర్వాల్, విమల్ సోంథాలియా, మహేంద్ర కుమార్ డాకోతియా, వినోద్ కుమార్ డాకోతియా, ఉదయ్ మోర్, ఓం ప్రకాశ్ అగర్వాల్, రాహుల్ అగర్వాల్, మోహన్ లాల్ తొండవాలే, యోగేంద్ర సింఘానియా, ఆశిష్ అగర్వాల్, రమేష్ కుమార్ అగర్వాల్, సునీల్ కుమార్ అగర్వాల్, దీపక్ అగర్వాల్, మహిళా సభ్యులలో విమల్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, మాయా అగర్వాల్, శీలా అగర్వాల్, పుష్పా గుప్తా, సరితా అగర్వాల్, శశి అగర్వాల్, రత్నీ అగర్వాల్, స్నేహలతా అగర్వాల్, సంగీతా సోంథాలియా, సవితా అగర్వాల్, సారికా అగర్వాల్, పూనమ్ అగర్వాల్, ఆర్తీ సింఘానియా, మోనిషా అగర్వాల్ తదితరులు హాజరయ్యారు. విచ్చేసిన అతిథులను శాలువాలతో సభ్యులను సత్కరించారు. సుమారు 500 మందికి పైగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

# హైదరాబాద్ లో పెరుగుతున్న వాణిజ్య అవకాశాలు

- **ఆధునిక ఆభరణాల షోరూములు మహిళల ఆకర్షణకే కాక ఉపాధి అవకాశాలు పెంపుకు దోహదపడతాయి**
- **"స్పార్క్ల జువెల్స్" శుభారంభం లో రాష్ట మంత్రి శ్రీనివాసుల రెడ్డి లిలి పాల్గొన్న శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**






**శేరిలింగంపల్లి,నవంబర్ 10(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురనగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్పార్క్లా జువెల్స్'ను రెవెన్యూ,గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి,యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వాణిజ్య అవకాశాలతో పాటు యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లో ముందుకు వస్తుండటం శుభపరిణామం అన్ని పేర్కొన్నారు.స్పార్క్లా జువెల్స్ వంటి ఆధునిక ఆభరణాల షోరూమ్‌లు మహిళల ఆకర్షణకు,ఉపాధి అవకాశాల పెంపుకూ దోహదపడతాయి" అన్నారు.కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యజమానులు నాణ్యత,విశ్వసనీయత, వినియోగదారుల సంతృప్తిని ప్రాధాన్యంగా తీసుకొని వ్యాపారం నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా కార్తీక వనభోజనాలు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 10, (వార్తాప్రభ) :** మేడ్చల్ మండలం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని ప్రశాంత వనము ఫారెస్ట్ బ్లాక్ పార్క్ నందు శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రముఖమైనదని, కానీ వారి పరిస్థితి నేడు దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టపరమైన సహాయ సహకార విషయాలలో తాము బ్రాహ్మణులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో బ్రాహ్మణుల ఐకమత్యం చాలా కీలకమని అన్నారు. బ్రాహ్మణులు సంఘటితం కోసం కార్తీక వనభోజనాల లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఇలాంటి కార్యక్రమాలలో బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు దిత్య శృతి పాటిల్, మహతి, వరలక్ష్మి సాయి పుష్కల, ప్రొద్భుల, అక్షల సాంప్రదాయ నృత్యాలు పేరి కావ్య, పేరి కామేశ్వరి ల గీతాలతో ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా గడిచిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం అతిథులను, దాతలు సౌరభ్ టాగూర్, హనుమంతరాయ శర్మ, రాంభాటి, మోచర్ల రవిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ మంకాల, జగదీష్, జియ్యర్ కిరణ్ కుమారాచార్యులు దంపతులను సంఘం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు చక్రధారి శ్రీరామ శర్మ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య స్వామి, సంఘం సభ్యులు శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, , శివభాస్కర్, సంజీవరావు, అచ్యుతుని ఫణీంద్ర, సాయి, మహిళా సభ్యులు రేఖాజ్యోతి, లక్ష్మీ కుమారి, హైమ, గీత, శ్రావణి, రుచిత, సుందరి, సునీత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఎన్నారై పాలసీ రూపకల్పనలో భాగంగా ఢిల్లీ, కేరళ పర్యటనలు

**జగిత్యాల, ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర ఎన్నారై పాలసీ రూపకల్పనలో భాగంగా ఢిల్లీ, కేరళ రాష్ట్రాల్లో అధ్యయన పర్యటనలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ అంబాసడర్ డా. బి. ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయ కార్మికుల భద్రత, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం, పలు రాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేయడం ఈ పర్యటనల ప్రధాన లక్ష్యమని వారు వివరించారు. ఈ క్రమంలో, నవంబర్ చివరి వారంలో ఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులను కమిటీ సభ్యులు భేటీ అవుతారు. అలాగే, డిసెంబర్ రెండవ వారంలో కేరళ పర్యటన సందర్భంగా, అక్కడి ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేస్తున్న "నోర్కా" వంటి సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించనున్నారు.

# హైదరాబాద్

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక




**హైదరాబాద్:,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్‌జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్వర్యంలోజూబ్లీహిల్స్ లోని స్ట్రోకేస్ స్విమ్మింగ్ స్కూల్ పూల్‌లో ఆదివారం అంతర్ జిల్లా ఈత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులును రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లుస్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి గిరిధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియే షన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సెవెన్ సీస్ ఎంటర్టైన్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం శంకర్,స్ట్రోక్స్ స్విమ్మింగ్ అకాడమీ ఎండి భరత్ కుమార్, ఇన్ఛార్జి వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, జాతీయ కోచ్‌భూషణ్ కుమార్, కోశాధికారి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంపూర్ణ మద్దతుతో ఖచ్చితమైన బిఆర్ఎస్ అభ్యర్థి విజయం - బిఆర్ఎస్ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, నవంబర్ 10, (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి తెరపడింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రసారంలో భాగంగా చివరి రోజు వీకర్ సెక్షన్ కాలనీ, సాయిబాబా నగర్, బాబా సైలానీ నగర్, స్వరాజ్ నగర్, లతో పాటు పలు కాలనీలలో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారితో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కు మద్దతుగా పాదయాత్ర ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 12 ఏళ్ల కాలంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన కృషి, ప్రజలకు అందించిన సంక్షేమం మరో మారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపుకు బాటలు వేస్తాయన్నారు. ఇంటింట ప్రచారం ద్వారా ప్రజలకు చేరుతున్న తరుణంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనతో టిఆర్ఎస్ గెలుపు ఖాయమైందని, మెజార్టీ మాత్రమే తెలియాల్సి ఉందన్నారు. నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, బిఆర్ఎస్ గెలుపు కేవలం జూబ్లీహిల్స్ వరకే పరిమితం కాదని, బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటి సమాధానం ఇవ్వాలని, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ప్రజల సంక్షేమం తిరిగి పునఃప్రారంభం అవ్వాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ జిందాషా మదార్ రెహమతుల్లా ఆలే ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న కె.యం.ప్రతాప్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 10, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ లో జరిగిన హజరత్ జిందాషా మదార్ (రెహమతుల్లా ఆలే) ఉర్సు ఉత్సవాలలో భాగంగా దర్గా కమిటీ వారు నిర్వహించినటువంటి సందలే షరీఫ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేసి సందల్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ హజరత్ జిందాషా మదార్ (రెహమతుల్లా ఆలే) ప్రజలందరిని చల్లగా చూడాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.సిరాజ్, ఎండి రియాజ్, షైక్ బాబు మియా,ఎండీ రషీద్,షైక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మల్లంపల్లి, ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని కొడిశాల కుంట, మల్లంపల్లి గ్రామాలలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, డి ఆర్డి ఏ ఎ పి డి,శ్రీనివాస్ ల తో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకేపీ, ద్వారా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు.

# ఎడిటోరియల్

## దేశ రాజకీయాల్లో బీహార్ ప్రకంపనలు

బీహార్ ఒక పెద్ద రాష్ట్రం. హిందీ బెల్ట్ లో అతి కీలకమైన రాష్ట్రం. అక్కడ కనుక రాజకీయంగా మార్పు వస్తే అది జాతీయ స్థాయిలోనే బిగ్ సౌండ్ చేస్తుంది. బీహార్ మీద అందుకే అందరూ ఫుల్ ఫోకస్ పెట్టేశారు. బీహార్ మహా ఘట్ బంధన్ ని గెలిపించడండి. ఈ ఒక్క ఓటుతో జాతీయ స్థాయిలో రాజకీయం కూడా మారుతుంది అని కాంగ్రెస్ నేతలు చాలా కాలంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. బీహార్ కి డైరెక్ట్ గానే కేంద్ర రాజకీయాలతో సంబంధం ఉంది. దాని పేరే జేడీయూ, దాని అధినేత ప్రస్తుత సీఎం నితీష్ కుమార్ కూడా చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.బీహార్ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న రానున్నాయి. ఈ ఫలితాలు కనుక మహా ఘట్ బంధన్ కి అనుకూలంగా వస్తే మాత్రం జాతీయ స్థాయిలో అతి పెద్ద సంచలనమే అవుతుంది అని అంటున్నారు. నితీష్ కుమార్ ఓటమి చెంది మాజీ సీఎం అయితే మాత్రం అది ఒక్కలా ఉండదని అంటున్నారు. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఖాళీగా అయితే లేరు. ఆయన కూటములు మార్చి మార్చి సీఎం పదవిలో అలా రెండు దశాబ్దాల పాటు కొనసాగారు. ఇపుడు ఆయన కనుక ఒక్కసారి మాజీ సీఎం అనిపించుకుంటే అపుడు ఎలా అన్నది ఒక చర్చ.నితీష్ కుమార్ కి ఇక్కడ ఉమ్మడి ఏపీ సీఎం మర్రి చెన్నారెడ్డితో ఒక పోలిక కూడా పెడుతున్నారు విశ్లేషకులు. చెన్నారెడ్డిని ఎపుడూ కాంగ్రెస్ ఖాళీగా ఉంచలేదు, ఏదో ఒక పదవిని ఇస్తూ ఆయనను అలా అధికార కేంద్రంగానే చేస్తూ వచ్చింది. ఆయన కనుక ఖాళీగా ఉంటే పన్నే వ్యూహాలు ఏకంగా కొంప ముంచేస్తాయి అన్నది కాంగ్రెస్ ఆనాటి పెద్దల నమ్మకం. అదే నిజం కూడా. ఇపుడు నితీష్ కుమార్ కూడా అలాంటి స్టామినా ఉన్న వారే అని అంటున్నారు. ఆయన ఓటమిని ఓర్వలేరు అని అంటున్నారు. ఆయన మాజీ అయితే తరువాత పరిణామాలు ఎలా ఉంటాయో అన్న చర్చ సైతం సాగుతోంది.కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కి రెండు కీలక పార్టీల మద్దతు అందుతోంది. ఏపీ నుంచి టీడీపీ పదహారు ఎంపీ సీట్లు బీహార్ నుంచి నితీష్ కుమార్ కి చెందిన జేడీయూ ఎంపీలు 12 మంది కొమ్ము కాస్తున్నారు ఇందులో నితీష్ కుమార్ ఇండియా కూటమి వైపు టర్న్ తీసుకుంటారా అన్న చర్చ సైతం సాగుతోంది ప్రస్తుతానికి అది ఎంతో ఊహాజనితమైన ఆలోచన అయినప్పటికీ రాజకీయాల్లో ఏదీ జరగదు అన్నది ఏమీ లేదు దాంతో కనుక చూస్తే బీహార్ లో ఓటమి తరువాత నితీష్ కుమార్ ఎత్తుగడలు ఏ విధంగా ఉంటాయి అన్నది కమలనాధులు సైతం అంచనా వేస్తున్నారా లేదా అన్నది ఒక డౌట్.బీహార్ లో ఓటమి తరువాత నితీష్ కుమార్ ను కేంద్రానికి తీసుకుని రావాలి. కేంద్రంలో ఆయనకు కీలక శాఖలు ఇస్తూ ఉప ప్రధానిగా చేయాలన్న డిమాండ్ ఏమైనా పెడతారా అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దానికి బీజేపీ పెద్దలు అంగీకరిస్తారా అన్నది మరో సందేహంగా ఉంది అన్నది సైతం ప్రచారం. అలా కాకుండా నితీష్ ని మాజీ సీఎం గా అలా ఉంచితే అది అటు ఇటూ తిరిగి ఏకంగా ఎన్డీయే సర్కార్ కే ఎసరు తెస్తుందా అన్నది మరో చర్చ. అలా జరగాలనే కాంగ్రెస్ బలంగా కోరుకుంటోంది అని అంటున్నారు ఇండియా కూటమి ఆలోచనలు అలాగే సాగుతున్నాయి. అయితే కేంద్రంలో ప్రభుత్వం మాత్రం తుమ్మితే ఊడే ముక్కు అయితే కాదు, బలమైన ప్రధానిగా మోడీ ఉన్నారు. ఇక నితీష్ కుమార్ ఎన్డీయేలోనే కొనసాగేలా చూస్తారు. అంతే కాదు ప్లాన్ బీ కూడా రెడీ చేసుకుని పెట్టుకుని ఉంటారు అని అంటున్నారు. సో బీహార్ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా వస్తే ఇండియా కూటమికి దెబ్బ పడి అక్కడ ప్రకంపనలు పుడతాయి అని కూడా ఉంది. కాదు అనుకుంటే ఏమి జరుగుతుంది అన్నది కూడా ఉంది. సో వెయిట్ అండ్ సీ.

## రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా యేదుపాటి వెంకట రమణి నియామకం



విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి )విజయవాడ తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య సతీమణి యేదుపాటి వేంకట రమణి రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె సీఎం చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్ కి, ఎంపీ కేశినేని చిన్నికి, ఎమ్మెల్యే సుజనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు తాను అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తెదేపా అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని ఆమె తెలిపారు.

## అమ్మ అభిలాష



ఎదగాలంటే ఒదగాలి
గెలవాలంటే నిలవాలి
పచ్చదనమే కోరితే
చెట్లను విరివిగా పెంచాలి
దక్కాలంటే గౌరవము
ఎక్కాలంటే అందలము
ప్రతిభనే వెలికి తీయాలి
బాహాటంగా చాటాలి
బాగుండాలంటే బ్రతుకులు
దురాలవాట్లే మానాలి
విజ్ఞానమే విరియాలి
అజ్ఞానమే తొలగాలి
కావాలంటే స్నేహము
కుటుంబాల్లో క్షేమము
నమ్మకమే ఉండాలి
అనురాగాలే పండాలి

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడుసెల్:9966 414580

## చిట్టినగర్ సెంటర్లో కార్తికేయ సంగం డైరీ పార్లర్ ను ప్రారంభించిన నాగుల్ మీరా

### హాజరైన మేయర్ భాగ్యలక్ష్మి""""అడ్డూరి శ్రీరామ్.."ఎమ్మెస్ బేగ్.. వెల్లంపల్లి







**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ సెంటర్లో కార్తికేయ సంగం డైరీ పార్లర్ నుప్రారంభించిన రాష్ట్ర టిడిపి నేత నాగుల్ మీరా. చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడునాగుల్ మీరా చేతుల మీదుగా. రిబ్బన్ కట్ చేసి అమ్మకాలు ప్రారంభించారు.. భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్.. మరియు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు...మాజీ మంత్రి తనయుడు టిడిపి పార్టీ రాష్ట్ర నాయకుడు ఎంఎస్ బేగ్""ప్రముఖ సినీ నటుడు పిల్లా ప్రసాద్.. సంగం డైరీ. బిజినెస్ ఈస్ట్ వెస్ట్ జిల్లాల ఇంచార్జ్ మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా దూదేకుల కుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా మాట్లాడుతూ సంగం డైరీ పాలు పెరుగు మరి కొన్ని ప్రొడక్ట్స్ చాలా బాగుంటాయని. అలాగే ఈరోజు ప్రారంభించిన షాపు వ్యాపారంలో అభివృద్ధి చెందాలని కార్తికేయ సంగం డైరీ పార్లర్ ప్రోపరేటర్ నాగోతి నాగ దుర్గారావుని అభినందించారు... మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సంగం పాల డైరీ సిబ్బందితో సంగం పాలు పదార్థాల వివరాలు అడిగి వాటి రుచులను తెలుసుకున్నారు. వ్యాపారం ప్రారంభించిన మొదటి రోజు మందల సంఖ్యలో స్థానిక ప్రజలు వచ్చి సంగం పాలు మరియు పెరుగు సంగం భారీ ప్రొడక్ట్స్ యొక్క తయారుచేయబడినటువంటి.. స్వీట్స్ బాదం పాలు. జున్ను...కోవా. బాస్మతి. పన్నీరు అనేక రకాల వస్తువులు ప్రజలు కొనుగోలుచేశారు..ఈప్రారంభోత్సవకార్యక్రమంలో..గురు స్వామి మురళీధర్ నంబూద్రి..శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త.. అవ్వారు బుల్లబ్బాయి... పాత శివాలయం దేవస్థానం చైర్మన్.. బొమ్ము మధు... మరియు పాలక మండలి సభ్యులు"" నగరాల కార్పొరేషన్ డైరెక్టర్.. సుఖాసి కిరణ్...అంతరాత్మ తెలుగు పత్రిక ఎడిటర్ గుర్రంశ్రీనివాసరావు."" పేరా బత్తుల రమణ... పైడిపాటి రమేష్.. సగురుపిల్ల రమేష్...రిత్విక్ కాలేజీ.. మరియు రాకేష్ పబ్లిక్ స్కూల్ అధినేత ఎన్విరావ్.... శ్రీ గౌతమ్ పబ్లిక్ స్కూల్ అధినేత నల్లాన సూర్యారావు.... అయితా కృష్ణ కిషోర్... మజ్జి శ్రీనివాసరావు.. సంగం డైరీ ఉద్యోగులు... రాజేంద్రప్రసాద్.. సురేష్. మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో పండ్ల రసాలతో అభిషేకం





**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం 20వ రోజు స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు నిర్వహ ఇచ్చినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహ అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు,కార్తీక మూడవ సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భీమనవారి పేట మిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో అభిషేకా లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జాము నుండి నుండి స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అభిషేకాలు జరిగాయని తెలిపారు , నిత్యం ప్రతిరోజు సాయంకాల ప్రదోషకాలంలో ఆకాశదీప కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, స్వామివారికి నిత్యం కైంకర్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు, ప్రతిరోజు ఒక్కో ద్రవ్యముతో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ దాని యొక్క తాత్పర్యాన్ని భక్తులకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు, సోమవారం స్వామివారికి పళ్ళ రసాలతో అభిషేకం నిర్వహించడం విశేషం, ప్రతి సోమవారం దేవాలయంలో భక్తులకు ఈరోజు సుమారు 1500 మంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు , భక్తులు వేకువజాము నుండే పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు, ,ఈ కార్యక్రమం ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు.

## ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

### విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్




**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించమని విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 6, ఇంజనీరింగ్ 6, రెవిన్యూ 2, పబ్లిక్ హెల్త్ 1, వి ఏ ఎస్ 4 మొత్తం కలిపి 19 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ %అ/ఎ% పి సత్యకుమారి, ఇంచార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ వర్క్స్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "88" ఫిర్యాదులు స్వీకారం



**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 88 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూవివాదాలకు, ఆస్తి వివాధాలకు, నగదు లావాదేవీలకు సంబంధించినవి 44, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 5, కొట్లాటకు సంబంధించినవి 4, రోడ్డు ప్రమాదాలకు సంబంధించినవి 3, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి 9, దొంగతనాలకు సంబంధించి 7, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 16, మొత్తం 88 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.



## చింతలపూడి వెంకటరమణ (లక్ష్మీ బాబు) ఆధ్వర్యంలో వేలాదిమంది కి అన్న ప్రసాదం వితరణ





**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఎలాంటి వేడుకలు ఘనంగా జరిగినా అది ""చింతలపూడి"" బ్రదర్స్ బ్రాండులో జరుగుతుంటాయి. అది సర్వ మతాల పండుగలు కావచ్చు...దేశ నాయకులు, సంఘ సేవకుల జయంతి, వర్ధంతి కావచ్చు. చింతలపూడి బ్రదర్స్ అందరికన్నా ముందుంటారనేది పశ్చిమ లో వారిదైన ముద్ర ఉంటుందని అందరికీ తెలిసిందే... అదే పంథాలో.. కార్తీక మాస పరమేశ్వరుని ప్రీతిగా అన్న మారాధన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆంజనేయ వాగు సెంటర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికిపంచామృత అభిషేకము మరియు కుంబాభిషేకము దేవస్థాన అర్చకుల చేత అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 3000 మంది భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చింతలపూడి సత్యనారాయణ , చింతలపూడి పవన్ కుమార్, చింతలపూడి వెంకటరమణ ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ చిత్ర కళా సంత పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర కల్చర్ అండ్ క్రియేటివిటీ కమిషన్ విభాగం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో తెలుగు వరల్డ్ ఆర్టిస్ట్స్ ఆర్ట్ సోసైటీ (టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్) ఆధ్వర్యంలో జరగబోయే 4వ చిత్రకళా సంత పోస్టర్ ను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్ జనరల్ సెక్రటరీ బాలయోగి తో పాటు సోసైటీ సభ్యులు కలిశారు. చిత్రకళకారులకు ప్రోత్సహంతో పాటు మార్కెట్ కల్పించటానికి చిత్ర కళా సంతను డిసెంబర్ 14 వ తేదీ బందర్ రోడ్ లోని దూరదర్శన్ అండ్ టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులో నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కు తెలిపారు. సామాన్యుల ఇంటిలో కూడా ఒక పెయింటింగ్ వుండాలనే ధ్యేయంతో చిత్ర కళకారులు తక్కువ ధరలకే పెయింటింగ్స్ ను అమ్మకానికి పెడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్ ఉపాధ్యక్షులు టి.వెంకట రావు, ఎ.రాము, జాయింట్ సెక్రటరీ మురళీ కృష్ణ, కన్వీనర్ మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డ్

### కాచవరం ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇర్ఫాన్ పాషా



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కాచవరం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇర్ఫాన్ పాషా కు అరుదైన గౌరవం దక్కింది. ఉర్దూ అకాడమీ ఆంధ్రప్రదేశ్ జీవితకాల సాఫల్య అవార్డు కు ఇర్ఫాన్ పాషా ఎంపికయ్యారు. నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం మరియు భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి నాడు అవార్డును ఇర్ఫాన్ పాషాకు ప్రధానం చేస్తారు.విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రం నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీద అందుకోబోతున్నారు ఇర్ఫాన్.ఉర్దూ అకాడమీ వారు ప్రధానం చేసే ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నంలో పనిచేయుచున్న ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషాకు రావటం విశేషం.మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా ఉర్దూ ఉపాధ్యాయుడు, విద్యారంగంలో అందించిన విశేష సేవలకు, విద్యా వ్యవస్థ అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి, పాఠశాలలో సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి లైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డును కు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అనధికార కట్టడాల తొలగింపు

- రాజకీయ నాయకులు వత్తిడి పని చేయలేదా......
- ఇచ్చిన ముడుపులు చాల్లేదా.......
- నిజంగా ఈ పద్ధతి కొనసాగుతుందా......

(యేమినేని వెంకట రమణ )



**విజయవాడ పశ్చిమ నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనధికార కట్టడాలను తొలగించామని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.ఇది మంచిదే..మున్సిపల్ కార్పోరేషన్ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు మంచి నిర్ణయమే.... సోమవారము ఉదయం విద్యాధరపురంలోని రోటరీ నగర్ రోడ్, కబేళ వద్ద మరియు నిమ్మగడ్డ సోమశేఖర వారి వీధి మొగల్రాజపురం వద్ద గల అనధికార కట్టడాలను విజయవాడ నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఇదంతా నిజమేనా అనే అనుమానం వచ్చినా ఫోటోలు కూడా షేర్ చేశారు కనుక నమ్మాల్సిందే...ఇంతకూ ఈ చర్యలకు కారణం ఇంటి యజమాని





మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అడిగినంత ఇవ్వలేదా.... లేక రాజకీయ నాయకుల వత్తిడి చాల్లేదా.... అనే అనుమానం నగర వాసుల్లో సమాధానం లేని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంత ఖచ్చితత్వంతో విధులు నిర్వహిస్తున్న సిటీ ప్లానింగ్ విభాగం అధికారులు జల్లెడ పట్టకుండానే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వందల్లో అక్రమ నిర్మాణాలు దొరుకుతాయనేది బహిరంగ రహస్యమే.... ఉదాహరణకు రమణయ్య కూల్ డ్రింక్స్ ఎదురుగా ఇటీవలే నిర్మిస్తున్న ఓ కట్టడానికి ఇచ్చిన ప్లాను రూపాన్ని మార్చేశారు. 49 వ,డివిజన్ ప్రైజర్ పేట లో స్వయంగా ఓ కార్పొరేటర్ అభ్యంతరం చెప్పినా... అనధికార నిర్మాణం జరుగుతూనే ఉంది. 44 వ, డివిజనులో అధికారులు ఖచ్చితత్వంతో పర్యటించి నిగ్గు తెలిస్తే ఎన్ని అక్రమంగా నిర్మించారో బయటకు వస్తాయని స్థానికులలే లెక్క చెబుతారు. ఇలాంటి వాటిపై దృష్టి సారించాలని స్థానికులు, రాజకీయ నాయకులు కోరుతున్నారు. ఐతే సోమవారం మొక్కుబడిగా అక్రమ నిర్మాణాలు తొలిగిస్తూఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార కట్టడాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా కట్టిన కట్టడాలను సిబ్బంది తొలగిస్తున్నారని అందులో భాగంగా విద్యాధరపురం లోని పెంట్ హౌస్ మరియు మొగల్రాజపురం లోని రేకుల షెడ్డు ను తొలగించినట్లు వివరించారు.

## ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

**కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు**



**ఇబ్రహీంపట్, నవంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** మెడికల్ కాలేజీలా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణను ఉద్యమంలో చేపట్టారు ఆ పార్టీ నాయకులు. ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు. మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి, షాబాద్, ఇబ్రహీంపట్నం మండలంలో గ్రామాల్లో వైసీపీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటికరణ వల్ల విద్యార్థులకు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని, కార్పొరేట్ వాళ్లకు అప్పగిస్తే అధిక ఫీజులు చెల్లించాలని, వైద్యం పేదలకు అందకుండా పోతుందని, గడప గడపకు వెళ్లి ప్రజలకు మెడికల్ కాలేజిల ప్రైవేటికరణ వల్ల జరిగే అన్యాయాలను తెలియజేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని ఈ సందర్భంగా శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గుంజ శ్రీనివాస్, తగరం సాంబయ్య,ప్రభాకర్, డొక్కా వెంకటరత్నం ఎస్సీ సెల్ తగరం నాగరాజు, షాబాద్ వైస్ కన్వీనర్ ఆనం నాగరాజు, యూత్ కన్వీనర్ గుంజిం మధు, ప్రచారకమిటీ పసుపులేటి రవీంద్ర, టి.ఎల్ రాజు వాలంటరీ విభాగ వింగ్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరుసు నిర్వహణపై కలెక్టర్ తో ఎంపీ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

- డిసెంబర్ 29 30 31 తేదీలలో కొండపల్లి హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు
- లక్షలాది భక్తుల రద్దీ దృష్ట్యా అన్ని శాఖల అధికారులతో త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించనున్న కలెక్టర్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా 429వ ఉరుసు మహోత్సవాలు డిసెంబర్ 29, 30, 31 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవ ఏర్పాట్ల పై విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని), మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సోమవారం నాడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శా తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉరుసు మహోత్సవానికి లక్షలాదిగా వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు, భద్రత ప్రమాణాలు, ఇతర అంశాలపై చర్చించారు. ఆస్థాన పీఠాధిపతులు సూఫీ అల్తాఫ్ బాబా ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి, ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అనే పలు అంశాలపై చర్చించారు. ఏర్పాట్లపై ముఖ్యంగా రోడ్లు, త్రాగునీరు,పారిశుధ్యం, కాలినడకదారి, వాహనాల పార్కింగ్,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత, అంశాలపై త్వరలో అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ లక్ష్మి శా నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుక్ షుబ్లీ, తదితరులు పాల్గొన్నారు



## మండలంలో కొనసాగుతున్న శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా సేవలు

**జి.కొండూరు, వెలగలేరు పిహెచ్ సి లలో గర్భిణీలకు పౌష్టికఆహారం అందజేత**

జి.కొండూరు, **నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**శ్రీ పుట్టపర్తి సత్య సాయి బాబా వారి శత వర్ష జయంతి వేడుకలలో భాగంగా విజయవాడలోని సీతారామపురం శ్రీ సత్య సాయి బాబా సేవాదళ్ వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని వెలగలేరు, జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీలకు, ఆశా కార్యకర్తలకు సోమవారం పౌష్టికాహారాన్ని అందజేశారు. నారాయణ సేవ (అన్నప్రాసద వితరణ)లో భాగంగా నిర్వాహకులు భోజనం ఏర్పాటు చేశారు.జి.కొండూరు, వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు చేతులుమీదుగా గర్భిణీలకు భోజనంతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నరాణి, విజయ, గ్రామాల ఇంచార్జ్ టీజేఆర్ గుప్తా,సేవాదళ్ ఇంచార్జ్ యన్.తులసి రామ్,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.




## కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా నల్లగోపుల చలపతి నియామకం. అభినందనలు వెల్లువ

**కలిదిండి నవంబర్ 10 (వార్త ప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్‌గా నల్లగోపుల చలపతి నియమితులైన సందర్భంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.సమాజ సేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, మరియు కృషి ఈ గౌరవానికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన నాయకత్వంలో మరిన్ని శ్రేయోభిలాషి కార్యక్రమాలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా చలపతి జనసైన్యం నాయకుడు మౌళి నాయుడు మాట్లాడుతూ,నా అన్నయ్య నల్లగోపుల చలపతి కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్‌గా నియమితులవడం ఎంతో గర్వకారణం. ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే కాలంలో ఆయనతో మేము కలలుగన్న లక్ష్యాలు సాకారం అవుతాయని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు.అభినందనలు నల్లగోపుల చలపతి సమాజ సేవలో మరిన్ని విజయాలు సాధించాలనే ఆకాంక్షతో.



## ఘనంగా సర్ చార్ల్స్ ఫిలిప్ బ్రౌన్ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 10(వార్తాప్రభ)**తెలుగు భాషా ప్రేమికుడు, తెలుగు సాహిత్య పునరుజ్జీవనానికి కృషి చేసిన మహనీయుడు సర్ చార్ల్స్ ఫిలిప్ బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కరరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బ్రౌన్ తెలుగును ప్రేమించిన విదేశీయుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. తెలుగు నేలకి సేవ చేసిన విదేశీయులలో మొదటి వారు కాటన్ గాక రెండవ వారు బ్రౌన్ అని వివరించారు.ఆయన రచించిన తెలుగు%–%ఆంగ్ల నిఘంటువు, పురాతన కవిత సంపుటి, సేకరించిన వేమన పద్యాలు, పోతన భాగవతము, పల్నాటి వీరచరిత్ర వంటి అమూల్య గ్రంథాలు తెలుగు సాహిత్యానికి చిరస్మరణీయమైన సేవలు అని వివరించారు. విద్యార్థులు వేమన పద్యాలు వల్లె వేయడం ద్వారా బ్రౌన్ కి నివాళులు ఘటించారు. తెలుగు ప్రజలందరూ తెలుగు భాష రక్షణకు నడుం బిగించాలని తెలుగు ఉపాధ్యాయులు శివనాగరాజు తెలిపారు.

## ముచ్చింతలలో కొత్త కలెక్టర్ల పర్యటన.....

**పెనుగంచిప్రోలు, నవంబర్ 10( వార్త ప్రభ)** రాష్ట్ర ప్రభుత్వానికి నూతనంగా నియమితులైన ఏడుగురు కలెక్టర్లు శిక్షణలో భాగంగా పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతా ల గ్రామంలో మూడు రోజులపాటు పర్యటిస్తున్నారు.వివిధ శాఖల అధికారుల సమక్షంలో, గ్రామాల్లోని సమస్యలు, ప్రభుత్వ పథకాలు, కార్యకలాపాలపై కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో అవగాహన పొందుతున్నారు....




## గురజ గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ.



**ముదినేపల్లి నవంబర్ 10 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని ముదినేపల్లి మండలం గురజ గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ, జనసేన పార్టీ ప్రజల కోసం, కార్మికుల కోసం, సాధారణ వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తోంది. గ్రామ స్థాయిలో పార్టీ శక్తివంతంగా ఏర్పడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నాను" అన్నారు. కార్యక్రమంలో ముదినేపల్లి మండల జనసేన అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు వర్రే హనుమాన్ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి భూపాల నాని, సంయుక్త కార్యదర్శులు వడ్లని ఆంజనేయులు, ఏఎన్ బాబు, మొటేపల్లి హనుమాన్ ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే కలిదిండి మండల అధ్యక్షులు బెల్లంకొండ వెంకన్నబాబు, కైకలూరు మండల అధ్యక్షులు ముమ్మారెడ్డి నాగమల్లేశ్వరరావు, మైగాపుల రామాంజనేయులు, మండవల్లి మండల నాయకులు చెన్నంశెట్టి నందకిషోర్, ఐటీ కోఆర్డినేటర్ కడిమి శివబాబు, తణుకుల రవితేజ, ఖాదర్ బాషా, నీటి సంఘం అధ్యక్షుడు గుడిసేవ సురేష్ తదితరులు పాల్గొన్నారు.స్థానికంగా గురజ గ్రామ జనసేన అధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాలకృష్ణ, షేక్ యాసిన్ గజారావు, పోకల సాయి పవన్ కుమార్, శీలం మురళికృష్ణ, ధనుష్ బొర్రా, విన్నకోట సుధీర్, వీరిశెట్టి కొండ, ముప్పిరిశెట్టి వెంకటేశ్వరరావు, శీలం కిరణ్‌కుమార్, మహిళ నాయకురాలు శీలం నాగమణి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురజ గ్రామంలో జనసేన జెండా ఎగరేసిన ఘనమైన వేడుక పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం.

## మచిలీపట్నంలో నిర్మల పాఠశాలలో మత వివక్షత.



**మచిలీపట్నం ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నిర్మల పాఠశాలలో అయ్యప్ప స్వామి మాల ధరించారని మత వివక్షత చూపించిన మచిలీపట్నం నిర్మల స్కూల్ యాజమాన్యం. నిర్మల పాఠశాలలో హిందూ మతం పై అడ్డంకులు సృష్టిస్తున్నారని విద్యార్థి తెలిపారు. హిందూ సాంప్రదాయం లో ఎంతో నియమనిష్టలతో అయ్యప్ప స్వామి మాల ధరిస్తారు. దీనిలో భాగంగా నిర్మల పాఠశాల ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి యువ కిషోర్ అయ్యప్ప స్వామి మాల ధరించారు.... అయ్యప్ప స్వామి మాల ధరించిన వారు స్కూలుకి రావద్దని పాఠశాల తరగతి గది నుంచి బయటకు పంపించిన నిర్మల స్కూల్ యాజమాన్యం. అయ్యప్ప స్వామి మాలలు ధరించి పాఠశాలకు రావద్దని హుకుం జారీ చేసిందని ఆరోపించారు..... క్రిస్టియన్ మైనార్టీ పాఠశాల లో ఇలా మాలలు ధరించిన ,చేతికి దేవుడు కు సంబంధించిన తాళ్లు ధరించరాదని ఆంక్షలు విధిస్తున్నారని తెలిపారు... అయ్యప్ప స్వామి, దుర్గాదేవి మాల ధరించిన వారిపై వివక్షత చూపిస్తున్న నిర్మల పాఠశాల యాజమాన్యం. నిర్మల పాఠశాలపై జిల్లా కలెక్టర్ కు స్వయంగా ఫిర్యాదు చేసిన విద్యార్థి. నిర్మల పాఠశాల యాజమాన్యంపై హిందువులు సీరియస్ అయ్యారు . అయ్యప్ప స్వామి మాల ధరించినందుకు విద్యార్థిని పాఠశాలకు రానివ్వకపోవడంపై మండిపడుతున్నారు. నిర్మల పాఠశాల యాజమాన్యం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుందని ఇలాంటి ఘటన మరల పునరావృతం అయితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఏటూరు రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ



**చేజర్ల నవంబర్ 10 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని ఏటూరు రైతు సేవా కేంద్రం నందు సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్.సిరాజుద్దీన్ మండల టీడీపీ యువత అధ్యక్షులు ఆర్.ఆది నారాయణ రెడ్డి సి.హెచ్ రామ నాయుడు నాయకులు వై రఘురామి రెడ్డి టీడీపీ మండల రైతు ఉపాధ్యక్షులు ఒ.రమేశ్ టీడీపీ నాయకులు భారత మహాసేన అధ్యక్షులు జె. బాబు ఎంపీటీసీ షేక్. మస్తానయ్య పువ్వాడి సుధాకర్ ఉప సర్పంచ్ యు.రవీంద్ర నాయుడు రైతు నాయకులు మండల వ్యవసాయ అధికారి హిమ బిందు గ్రామ వ్యవసాయ సహాయకులు ఇమ్రాన్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమనికి పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ





**హనుమాన్ జంక్షన్, నవంబర్ 10 (వార్తాప్రభ)** బాపులపాడు మండలంలోని బాపులపాడు గ్రామంలో గల శివాలయం వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరైన గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ. అలాగే బాపులపాడు మండలంలోని కాకులపాడు గ్రామానికి చెందిన జోగి మాణిక్యాలరావు కుమారుడు విషాల్ %–% హర్షిత వివాహమహోత్సవ కార్యక్రమానికి హాజరైనా గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ , హిందూపురం మాజీ లోకసభ సభ్యులు గోరంట్ల మాధవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు గౌరవపూర్వకంగా ఆతిథ్యమిచ్చారు.

## శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి : ఎస్పి

**విజయనగరం, నవంబరు 10 (వార్తాప్రభ)** గ్రామాలలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి ఏ.ఆర్.దామోదర్ సూచించారు. ఆదివారం ఆయన సంతకవిటి రాజాం, తెర్లాం, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి పోలీస్ స్టేషన్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకమై, సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్న ఎస్పి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

# నూతనంగా ఏర్పాటు అవుతున్న మార్కాపురం జిల్లా కు "కాటమ రాజు" పేరు పెట్టండి.

● ప్రభుత్వానికి బి.సి.సంఘం నాయకుల వినతి. ● నవంబర్ 16 న కాటమ రాజు దేవాలయం వద్ద 10 వేల మంది తో యాదవ కార్తీక వన సమారాధన. ● ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన రాచగోర్ల వెంకట్ రావు కు ఘన సత్కారం



మార్కాపురం, ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ వేణుతల కాటంరాజు గంగా భవాని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాల ఐక్య సంఘాల వేదిక కు నూతనంగా అధ్యక్షులు గా ఎన్నికైన ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు యాదవ్ అలియాస్ సిరిపురం వెంకట్రావు యాదవ్ ని మార్కాపురం బీసీ భవన్ లో ఘనంగా సన్మానించడం అయినది. ఈ రోజు కాటంరాజు ఆలయ సందర్శన చేసిన అనంతరం జరిగినటువంటి కార్యక్రమంలో ఈనెల 16వ తేదీన ప్రకాశం జిల్లా స్థాయి యాదవ కార్తిక వనభోజనాల నిర్వహణ గురించి చర్చించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వెంకట్రావు యాదవ్ మాట్లాడుతూ ఇంతవరకు ఒంగోలు కేంద్రంగా కొత్తపట్నం సముద్రతీరాన భారీ స్థాయిలో జిల్లా యాదవులందరి మద్దతు తోటి కార్తీక వనభోజనాలను నిర్వహించే వారమని ఈ సంవత్సరం జిల్లాలోని పలువురి కోరిక మేరకు యాదవుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవస్థానం వద్ద దేవస్థానం వారు నిర్వహించే కార్తీక వనభోజనాలను జిల్లా స్థాయిలో నిర్వహించాలని తీర్మానించామని అందుకు సంబంధించి ఈరోజు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ సందర్శించి ఏర్పాట్ల గురించి సంబంధిత వ్యక్తులతో చర్చించామని తెలిపారు కనిగిరి కందుకూరు ఒంగోలు దర్శి అద్దంకి చీరాల ప్రాంతాల నుండే కాక నూతనంగా ఏర్పాటు కాబోయే మార్కాపురం జిల్లాలో అంతర్భాగమైనటువంటి మార్కాపురం గిద్దలూరు కనిగిరి ఎర్రగొండపాలెం దర్శి నియోజకవర్గాల నుంచి కూడా అధిక సంఖ్యలో యాదవ సంఘీయులందరూ కూడా 16వ తేదీ జరగబోతున్నటువంటి కార్తీక సమారాధనకు భారీ స్థాయిలో హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీలలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గం ఏ పార్టీ అధికారంలో ఉన్న పూర్తి స్థాయిలో తగిన గుర్తింపును పొందలేకపోతున్నారని రానున్న రోజుల్లో వస్తున్నటువంటి మార్పులకు అనుకూలంగా కుల గణన చేసి బీసీ జనాభా ప్రాతిపదికన నామినేటెడ్ పదవులు గాని ఇంకేదైనా ఉన్నతమైనటువంటి పదవులు గాని కేటాయించాలని డిమాండ్ చేశారు అన్ని రాజకీయ పార్టీల వారు యాదవ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా చూసే సంప్రదాయాన్ని మానుకొని మాలాంటి వారికి అవకాశాలు ఇచ్చినట్టుగానే రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గ నాయకులు వివిధ పార్టీల్లో ఉన్నప్పటికీ ఆయా పార్టీలలో తగిన గుర్తింపు గౌరవము ఇస్తూ ఉండాలని మనవి చేశారు. ఒంగోలు నియోజక వర్గంతో పాటు జిల్లా మొత్తం అధిక సంఖ్యలో ఉన్నటువంటి యాదవ సామాజిక వర్గం ఎంతో చైతన్యవంతంగా ఉందని ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా పోటీ చేసే స్థాయి ఉన్నప్పటికీ కూడా ఆర్థిక పరిస్థితులు చూపి ముంది చేసి చూపుతున్నటువంటి పరిస్థితి స్వాతంత్రం వచ్చినాటి నుంచి నేటి వరకు జరుగుతూనే ఉన్నాయని మేమున్న జనాభా ప్రాతిపదిక మాకు రావాల్సిన ఎమ్మెల్యే సీట్లు గాని ఎమ్మెల్సీలు గాని ఇవ్వకుండా చేస్తున్నటువంటి రాజకీయ పార్టీలకు సంఘం తరఫున ఒక మనవి చేస్తానని సంఘీయుల సంఖ్య బలాన్ని గుర్తుంచుకొని వారిని ఓటు బ్యాంకుగా వాడుకునే తత్వాన్ని పక్కనపెట్టి అన్ని రాజకీయ పక్షాల వారు మాకు తగిన గుర్తింపు గౌరవాన్ని ఇవ్వాల్సినటువంటి బాధ్యత ఉందని తెలియజేశారు. అంతేకాకుండా నూతనంగా ఏర్పాటు కాబోతున్నటువంటి మార్కాపురం జిల్లాకు ఇక్కడున్నటువంటి బీసీ సామాజిక వర్గం వారు ఎక్కువ మంది ఆరాధించే శ్రీ కాటమరాజు పేరును జిల్లాకు పెట్టాలన్నటువంటి డిమాండ్ తరచుగా వినిపిస్తుందని రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు ఎక్కడలేని విధంగా యాదవ సామాజిక వర్గాన్ని గుర్తిస్తూ బీసీలు మిగతా అన్ని వర్గాల వారు ఆరాధించే కాటమరాజు దేవస్థానం యొక్క ప్రశస్తిని తెలుసుకొని కాటమరాజు జిల్లాగా నామకరణం చేయడం సబబుగా ఉంటుందని ఒక బీసీ పేరైన ఒక జిల్లాకు పెట్టినటువంటి ఘనత ఇప్పుడు ఉన్నటువంటి ఎన్డీఏ ప్రభుత్వానికి సమకూర్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు మార్కాపురం ఎర్రగొండపాలెం దర్శి ఒంగోలు నియోజక వర్గాలకు చెందినటువంటి యాదవ సోదరులు జరిగినటువంటి సమావేశంలో ఈనెల 16వ తేదీన సుమారు పదివేల మందితో యాదవ కార్తీక వనభోజనాలను నిర్వహించాలని తీర్మానించడం అయినది ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్ కేతన్ శ్రీనివాస్ యాదవ్ మార్కాపురం నియోజకవర్గానికి చెందిన మూరబోయిన బాబురావు యాదవ్వరి గొర్ల గాలయ్య యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ కందిర నాసరయ్య యాదవ ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్ నక్క శ్రీనివాస్ యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ తోకల ఎల్లయ్య యాదవ్ దర్శి నియోజకవర్గానికి చెందిన మోడీ వెంకటేశ్వర్లు యాదవ్ కనిగిరి నియోజకవర్గం చెందిన పాశం వెంకటేశ్వర్లు యాదవ్ శ్రీనివాస్ యాదవ్ ఒంగోలు నియోజక వర్గానికి చెందిన గోళ్ల వెంకటేశ్వర్లు యాదవ్ తోకల వీరయ్య యాదవ్ కటారి సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధ దత్తత ఒక వరం

**- మార్గదర్శకాలకు అనుగుణంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ ఏడాది నవంబర్ నెలలో దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో దత్తత అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దత్తతకు సంబంధించిఎట్టిపరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని.. చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసినదిగా తెలియజేయుచున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల దత్తత ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీవో రాజేశ్వరరావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు

# సిట్ దూకుడుతో కల్తీగాళ్ళకు వణుకు మొదలు ....

● కమిషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేశారు ● టిటిడి పై తప్పుడు కథనాలు రాసిన సాక్షి పత్రికపై చర్యలు తీసుకోవాలి ● ఎంతటి మారినైనా క్షమించేది లేదు ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



అమరావతి ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాష్ట్రంలో హిందువుల ఆరాధ్య దైవం కలియుగ వెంకటేశ్వర స్వామి.... కోట్లాది భక్తుల నమ్మకం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో కల్తీ అనే విషయం అందరి మనసులు కలిచివేసిందని. కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన స్వామి లడ్డు కల్తీ వ్యవహారం సుప్రీం కోర్టు వేసిన సిట్ కల్తీగాళ్లను అరెస్ట్ చేస్తుంటే పెద్ద కల్తీగాళ్లకు వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్ అన్నారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్తీ నెయ్యితో తిరుమల పవిత్రత భ్రష్టు పట్టించిన వైసీపీ ముఠా పాపం పండుతోందని జగన్ హయాంలో కలియుగ దైవానికి జరిగిన ఈ అపచారంలో పుట్టలో పాముల్లాగా ఒక్కొక్కరు బయటకొస్తున్నారని ఆయన తెలిపారు అందుకే సాక్షిలో అబద్దాల వార్తలు వండి వరుస్తున్నారని సుప్రీం కోర్టు నిబంధలకు విరుద్ధంగా నడుచుకుంటున్నది ఎవరు? అందరికి తెలుసని ఆయన విమర్శించారు సుప్రీం కోర్టు వేసిన సిట్ విచారణ స్వాగతిస్తున్నారు వైసీపీ నేతలే మీడియా ముందుకు వచ్చి చెప్పారని మరి సిట్ విచారణ చేస్తుంటే ఎందుకు వణుకుతున్నారని ఆయన విమర్శించారు మీ పాపం ఎక్కడ బయటపడుతుందో అని భయం మొదలైందా ? కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికే సాక్షి అంటేనే టిష్యూ పేపర్ అని ప్రజలకు అర్థం అయిపోయిందని ఆయన తెలిపారు. నిజాలు చెప్పటం సాక్షికి చేత కాదు, తితిదేలో కల్తీ నెయ్యిపై దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతిని ఆందోళన చెందుతుంటే.. రాజకీయం చేస్తున్నామని అనడానికి వైకాపా నాయకులకు అసలు జ్ఞానం ఉందా? అంటే మీరు పాపాలు చేస్తే తప్పు లేదు కానీ, మేము నిలదీస్తే తప్పుగా ఉందా? అడిగితే డైవర్షన్ రాజకీయం అని ఎదురు దాడి చేస్తారా? తప్పుడు రాతలు రాస్తున్న సాక్షికి సూటి ప్రశ్నలు అన్నారు 2022 లో సుబ్బారెడ్డి హయాంలో ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవీ డెయిరీ స్పెషాల్టీస్ లిమిటెడ్ బోలే బాబా డైయిరీ లు సరఫరా చేసిన నెయ్యి నుంచి నమూనాలో వెజిటబుల్ ఆయిల్ కల్తీ జరిగినట్టు తేలిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు రసాయనలతో తయారుచేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదములో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అని ఆయన ప్రశ్నించారు ధన దాహంతో కమిషన్లకు కక్కుర్తి కోసం ఎంతో పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేస్తారా అని ఆయన మండిపడ్డారు వైసీపీ హయాములో టీటీడీ చైర్మన్ గా పనిచేసిన జగన్ రెడ్డి జగన్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీసి మహాపాపానికి ఒడిగట్టారని ఆయన విమర్శించారు అజయ్ కుమార్ అనే వ్యక్తి నడిపిస్తున్న సుగంధ ఆయిల్ అండ్ క్రిమినల్ సంస్థ నుంచి భోలే బాబా రూ 8 కోట్ల కు పైగా విలువైన మోనోగ్లిసరైడ్ అసిటిక్ యాసిడ్ ఎస్టర్ రసాయనాలు 2022-2024కు మధ్య కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు ప్రమాదకర రసాయనలతో తయారుచేసిన 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని భోలేబాబా టీటీడీకి సరఫరా చేసి 250 కోట్లు దోచుకుందని ఆయన ఆరోపించారు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి పారదర్శకంగా ఉన్నామని సిగ్గు లేకుండా చెప్పుకుంటారా అని ఆయన ప్రశ్నించారు పారదర్శకం అంటున్న వైసీపీ అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో పి అంశాలపై ఏమి సమాధానమిస్తారని ఆయన ప్రశ్నించారు నెయ్యి కల్తీయే కాలేదంటూ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని తమ హయాంలో కల్తీపై భక్తుల నుండి ఫిర్యాదులే రాలేదంటూ తప్పుడు రాతలు రాస్తున్నారని ఆయన ఆరోపించారు మరి 2022 లో వైవి సుబ్బారెడ్డి చైర్మన్గా ఉన్నప్పుడు నెయ్యిలో పామాయిల్ కలిసినట్టు నివేదికలు వచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు భోలే బాబా డైరీ ఓనర్ హైదరాబాదులో మే నెలలోనే వైవి సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు చిన్న అప్పన్నని అడ్డం పెట్టుకుని భోలేబాబా డైరెక్షన్లతో రాయబారంలో జరిపింది నిజం కాదా? అని పాతర్ల రమేష్ ప్రశ్నించారు మీకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశంతో అడ్డగోలుగా టెండర్ నిబంధనలు మార్చి నాణ్యతకు తిలోదకాలిచ్చింది నిజం కాదా?అని ఆయన ఆరోపించారు ఒక్క లీటర్ కొనుగోలు చేయకుండా ప్రమాదకర రసాయనలతో చేసిన నెయ్యిని 319కి టెండర్ ఫైనల్ చేసింది వైసీపీ పెద్దలే నని ఆయన ఆరోపించారు దేవుడంటే భయం భక్తులేకుండా పాపపు పనులు చేసింది ఎవరు మీ హయాములో రాముల వారి విగ్రహ తల తీసివేసింది నిజం కాదా? తిరుమలలో అంటే కోట్లాది భక్తులకు ఒక సెంటిమెంట్ అటువంటి లడ్డు విషయంలో అపాచారం జరిగితే దాచి ఉంచడము మహా పాపం కాదా? వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్ తెచ్చి అందలమెక్కించి తిరుమల పవిత్రత మంట గలిపావు. తిరుమలను నీ అక్రమార్చనకు ఆదాయమును వనరుగా మార్చుకున్నావని ఆయన వెధవ చేశారు ఇక సిగ్గులేకుండా అవినీతి పత్రిక సాక్షిలో తప్పుడు కథనాలతో తమ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తారా? కల్తీ చేయటం తీవ్ర నేరం దాని కప్పు పుచ్చుకోవడమే ఇంకా తీవ్రమైన నేరం కాదా ? జగన్ రెడ్డి అని ఆయన విమర్శించారు

## మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో

# యూనిసెఫ్ ప్రతినిధుల భేటీ



అమరావతి/వెలగపూడి సచివాలయం ,నవంబర్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో యూనిసెఫ్ ప్రతినిధులు సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యతపై ఉపాధ్యాయులకు, పోషకాహారం తయారీపై వంట మనుషులకు శిక్షణ, నీరు శుద్ధి చేయడం, మెరుగైన పారిశుధ్య నిర్వహణ తదితర వాటిపై యూనిసెఫ్ తరపున టెక్నికల్ సపోర్ట్ అందించే అంశంపై ఈ భేటీలో చర్చ జరిగింది. ఈ భేటీలో యూనిసెఫ్ ప్రతినిధులు డా.జిలాలెం,డా.సాలిమాతో పాటు కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్, డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్రలు



భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాక్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, ట్రైనింగ్ సెంటర్లును సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-బంగ్లాదేశ్, భారత్-నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇవి మరింత వేగవంతమైనట్లు సమాచారం. ఉగ్రవాద శిక్షణ పొందేవారి కోసం బంగ్లా, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. బంగ్లా, నేపాల్ సమీపంలోని భారత్‌కు చెందిన రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన పలువురు కార్యకర్తలను అరెస్టు చేసిన అనంతరం చేపట్టిన దర్యాప్తులో ఈ విషయాలు గుర్తించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టుల పైన కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. ఉగ్ర సంస్థలు లష్కరే తయ్యిబాయి, జైషే మహమ్మద్ నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపాయి. ఇందులోభాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాకు, నేపాల్‌కు నిరంతరం వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు కావాల్సిన నిధులను తుర్కియే అందిస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఇ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు తుర్కియే నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపాయి.

## అలా చేయకపోతే.. కంపెనీలు మూసేయాల్సిందే

# దగ్గుమందు మరణాలపై కేంద్రం అల్టిమేటం

'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీ దారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఆదేశించింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది.ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్‌కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చి చెప్పింది.భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారు చేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారి తీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు.

# నూతక్కి వారి కండ్రికలో కోటి సంతకాల సేకరణ

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపాలి... జడ్పిటిసి పీర్ల పార్థసారథి**



**చేజర్ల నవంబర్ 10 (వార్తాప్రభ)** మండలంలోని నూతక్కి వారి కండ్రికలో సోమవారం ప్రజా వైద్యం ప్రజల హక్కు కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేజర్ల మండలం జడ్పిటిసి పీర్ల పార్థసారథి సర్పంచ్ తేళ్ళ వజ్రమ్మ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పొలం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గుట్టేటి మస్తాన్ రెడ్డి తేళ్ళ శేఖర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో చేజర్ల మండలం నూతక వారి కండ్రికలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు ప్రజాభిప్రాయం కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో భారీగా గ్రామస్తులు యువకులు పాల్గొని పై తమ గళాన్ని వినిపించడం జరిగినది.

## ఏ పి డబ్ల్యూ జే ఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావు ఎంపిక



**చెరుకుపల్లి మండలం నవంబర్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా చెరుకుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరేటి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరు పెంక్షనర్స్ భవన్ లో జరిగిన ఏ పీ డ్యూ జే ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షుడుగా కొనసాగిన భట్టిప్రోలుకు చెందిన యర్రంశెట్టి వేణుగోపాలరావుని రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తన శాయశక్తులా కృషి చేస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యూనియన్ బలోపేతం చేసేందుకు సహ జర్నలిస్ట్ లందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కైకలూరులో భారీగా పట్టుబడిన అక్రమ మద్యం ధ్వంసం.



**కైకలూరు నవంబర్ 10 (వార్త ప్రభ)** కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పట్టుబడిన భారీ మొత్తంలో అక్రమ మద్యంను ఈరోజు గౌరవ కోర్టు ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల ప్రకారం ధ్వంసం చేశారు.ఈ ధ్వంస కార్యక్రమం ఏలూరు డిఎస్పి శ్రీ డి. శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించబడింది.కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్. 235/2023 యు/ఎస్ 34(ఎ) ఏపీ ఎక్సైజ్ ఆక్ట్ కేసులో స్వాధీనం చేసుకున్న మొత్తం 2,945 బాటిల్స్ (ఫుల్ బాటిల్స్ 750 ఎమ్మెల్ %-% 213, క్వార్టర్ బాటిల్స్ 180 ఎమ్మెల్ %-% 2,732) మద్యాన్ని నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. అవులయ్య, ఎక్సైజ్ సీఐ ఎస్.కె రమేష్, కైకలూరు టౌన్ ఎస్ఐ ఆర్. శ్రీనివాస్, గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వోలు) మరియు మధ్యవర్తులు పాల్గొన్నారు.అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఏలూరు జిల్లాలో అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలను కఠినంగా అరికట్టడానికి పోలీసులు కట్టుబడి ఉన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష చూపబడదు" అని హెచ్చరించారు.అక్రమ మద్యాన్ని ధ్వంసం చేయడం ద్వారా సంబంధిత కేసులో న్యాయ ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. కైకలూరులో చట్టపరమైన చర్యల్లో భాగంగా అక్రమ మద్యం నాశనం %-% పోలీసుల దృఢ సంకల్పం పట్ల ప్రజల ప్రశంసలు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,చంద్రగూడెం గ్రామ పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి భూమికి సంబంధించి స్థలాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సోమవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మైలవరం తహశీల్దార్ అబ్దుల్ దరియా, ఎంపీడీవో పి.అనురాధ,రెవిన్యూ సిబ్బంది స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు. **-వార్తా ప్రభా ప్రతినిధి, మైలవరం**

# అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 10 (వార్తాప్రభ) :** సెయింట్ జేవియర్ హై స్కూల్ లో 1981 – 82 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బొమ్ములూరులో అంగరంగ వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత స్మృతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. తమ బ్యాచ్ లో ఎవరికైనా అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే అందరూ చేయి చేయి కలిపి వారికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు పదో తరగతి పాసై 43 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని తెలిపారు. ఆనాటి ఈ కార్యక్రమంలో 1981 – 82 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇకనుంచి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అయినా ఎంతమంది కలిసి వచ్చిన ఇటువంటి కలయికలే ఏర్పాటు చేసుకోవాలని మిత్రులంతా నిర్ణయించుకున్నారు. అలనాటి గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలిమెట్ల మోజెస్ బాబు, తణుకు వెంకట సుబ్బారావు, బట్టు సుధాకర్, మల్లంపాటి అమర్ కుమార్, గుండా బత్తుల రామ్మూర్తి, తాళ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇంత మందిని ఒకే చోట కలవటానికి ప్రయత్నం చేసిన సుబ్బారావు, మోజెస్ బాబులను మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మందికి పైగా విద్యార్థులు ఈ ఆత్మీయ కలయికలో పాల్గొన్నారు, ఈ కలయిక తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మనసుకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. అందరూ బాగుండాలని చిరునవ్వులతో బ్రతకాలి చిరంజీవిగా బ్రతకాలి అంటూ ఆత్మీయతతో ఒకలకొకళ్ళు చెప్పుకున్నారు.

# పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి నల్సా..

## -పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ జి.సుబ్రహ్మణ్యం గారు..

● చట్టం ముందు అందరూ సమానమే.. పేదలకు ఎలాంటి ఖర్చులేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు.. ప్రజా సేవకే 'అథారిటీ' సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేయండి..




**గుడివాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి సుప్రీంకోర్టు నవంబరు 9 1995 నాడు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ను ప్రారంభించడం జరిగిందని పదకొండవ జిల్లా న్యాయమూర్తి శ్రీ జి.సుబ్రహ్మణ్యం గారు తెలిపారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం స్థానిక బేతవోలు (విజయవాడ రోడ్) లోని స్నేహ చిల్డ్రన్స్ హోమ్‌లో ది మండల లీగల్ సెల్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ది చైర్మన్ మరియు పదకొండవ జిల్లా న్యాయమూర్తి మరియు మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ జి.సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరికి న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగ పర్చుకోవాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన పేదవర్గాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం పై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఇందుకు కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక జువనైల్ కోర్టులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చదువుతో అన్ని మారిపోతాయనీ.. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చక్కని క్రమ శిక్షణతో వచ్చిన అవకాశాలను సద్వినియోగం పర్చుకుంటూ తమకు తాము ప్రోత్సహించుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అడ్వకేట్స్ సాయి గణేష్, కమలామృతం మరియు రఫీ లు మాట్లాడుతూ బాలు కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ చట్టాలపై అవగాహన కల్గించారు. ఎస్సై గౌతమ్ కుమార్ మాట్లాడుతూ తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలనీ, సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేయాలనీ సూచించారు. అనంతరం స్నేహ డైరెక్టర్ నిరీక్షణరావుతో కలిసి జడ్జి సుబ్రహ్మణ్యం హోం పరిసరాలను పరిశీలించారు. తొలుత విద్యార్థినీలు ప్రదర్శించిన స్వాగత ప్రదర్శన ఆహుతుల్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి.ఆర్.సుబ్రహ్మణ్యం, హోం పర్యవేక్షురాలు బేబి రాణీ, పోలీసు మరియు హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో చట్టాన్ని నిర్వచించడంపై ఏఎన్ఆర్ కళాశాలలో అవగాహన సదస్సు



**గుడివాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎం.బి.ఎ. డిపార్టుమెంటు ఆధ్వర్యంలో పరిశ్రమలలో చట్టాన్ని నిర్వచించడం, దాని అవసరం మీద అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ అతిధిగా హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ టి.రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలలో పాటించవలసిన చట్టాలు, లేబర్ లాస్, ఇండస్ట్రియల్ రిలేషన్స్, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ మొదలగు అంశములు గురించి విద్యార్థులకు క్లుప్తముగా వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే.ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఎం.బి.ఎ.విభాగాధిపతి డాక్టర్. ఎం.బి.సువర్చుల, ఎం.బి.ఎ. అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోపిదేవి స్వామివారిని దర్శించుకున్న రిజిస్టర్ రాష్ట్ర కమీషనర్



**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఏపీ స్టేట్ రిజిస్టర్ కమిషనర్ ఎస్ .ఎస్ .శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.సోమవారం స్వామివారి దర్శనానికి దేవస్థానానికి కుటుంబంతో కలిసి విచ్చేసిన శ్రీనివాసరావును ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీతో శైవక్షేత్రాలు కళకళ. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని అన్ని శైవక్షేత్రాలు,విష్ణాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులు రద్దీతో కిటకిటలాడాయి.వేకువజాము నుంచే శివాలయాల్లో భక్తులు దీపారాధనలు చేసి స్వామిని దర్శించుకున్నారు.అనంతరం సమీపంలో ఉన్న విష్ణాలయాలను దర్శించుకుని పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ పరిసరాలు భక్తుల దైవ నామస్మరణలతో మార్మోగాయి.

# జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు శ్రీనగర్ ఆదిత్య విద్యార్థినులు




**కాకినాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ శ్రీనగర్ ఆదిత్య పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బ్లెస్సీ షానోన్, 10 వ తరగతి విద్యార్థిని రూపశ్రీ జాతీయ స్థాయి స్క్వాష్ పోటీలకు ఎంపికైన ట్లు పాఠశాల ప్రిన్సిపాల్.టి. రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. వీరు ఇరువురు ఢిల్లీలో త్యాగరాజు స్టేడియంలో 2026 జనవరి 10 నుండి 15 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటార న్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శృతిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఆనందాన్నిచ్చిందన్నారు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి మన దేశ కీర్తికి శిఖరాయమనం చేయాలని ఆకాం క్షించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఆదిత్యా విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ టి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా యేదుపాటి వెంకట రమణి నియామకం



**విజయవాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** విజయవాడ తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకురాలు రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ డైరెక్టర్ గా యేదుపాటి వెంకట రమణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె సీఎం చంద్రబా బుకి, మంత్రి నారా లోకేష్ కి, ఎంపీ కేశినేని చిన్నికి, ఎమ్మెల్యే సుజనా చౌద రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు తాను అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# అన్నదానం కు 10 వేలు విరాళం..



**పెనుగంచిప్రోలు, నవంబర్ 10 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా విజయ–వాడ రూరల్ తాడేపల్లి వాస్తవ్యులు పీత శివరామకృష్ణ, టోనీ మానస దంపతులు శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకములకు పదివేల రూపాయలు విరాళంగా ఆలయ సూపర్నెంట్ నాగేశ్వరావు కి సోమవారం అందజేశారు వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు...



రాష్ట్ర కాపు వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టరుగా కాకినాడ తెలుగు దేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరేంద్ర కుమార్ నియమితులయ్యారు.
–కాకినాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :

# గ్రామస్తుల సహకారంతో రహదారుల విస్తరణ : శాసనసభ్యులు యార్లగడ్డ

● ఐటీ కి చిరునామా గా విశాఖ ● లోకేష్ కృషి తో రాష్ట్రానికి పెట్టుబడులు



**గన్నవరం,నవంబర్ 10 (వార్తాప్రభ) :** వివిధ గ్రామాల్లో కుచించుకుపోయిన ప్రధాన రహదారులను గ్రామస్తుల సహకారంతో, వారి ఆమోదం మేరకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పిఏసిఎస్ లో రూ. 1.10 కోట్ల ఖర్చుతో చేపట్టిన కల్యాణమండపం నిర్మాణానికి సోమవారం ఉదయం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నున్న గ్రామంలోని ప్రధాన రహదారులు విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామంలోని ప్రధాన రహదారులను 100 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ మండపాన్ని ఏసీ కళ్యాణమండపంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఈ గ్రామంలో 2024 ఎన్నికల్లో తొలిసారి టిడిపి కి 1500 ఓట్లు మెజార్టీ వచ్చిందని ఇంతటి మెజార్టీ ఇచ్చిన గ్రామస్తులకు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని పిఏసిఎస్ లను ప్రత్యేక దృష్టితో చూసి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని నెట్టెం రఘురాం కు విజ్ఞప్తి చేశారు. గన్నవరంలో ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథార్టీకి ఇప్పటికే ప్రతిపాదన పంపించినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రెవిన్యూ రికార్డులు భారీ స్థాయిలో టాంపరింగ్ గురైనందున పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని 4 మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి చేయంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే వెంకట్రావు తెల్చి చెప్పారు.

**ఐటీ కి చిరునామాగా విశాఖ :** రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం ఐటీ కి చిరునామాగా మారనుందని ఎమ్మెల్యే వెంకట్రావు నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డాటా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత మరెన్నో డేటా సెంటర్లు ఏర్పాటు అవుతాయని తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేశారు. పెట్టుబడులు రావాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండటంతోపాటు, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉండాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో కోడిగుడ్లు పిల్లలు అంటూ ఐటీ మంత్రి కాలక్షేపం చేయగా, ప్రస్తుత ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించెందుకు, ఇతోదికంగా కృషి చేస్తున్నారని, లోకేష్ కృషి వల్ల రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటి సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని యార్లగడ్డ వివరించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమైనప్పటికీ హుందాతనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా రూ.39.46 లక్షలు డివిడెంట్ల రూపంలో సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి టిడిపి నాయకులు గోదళ్ల చిన్న రామారావు, పామర్తి శ్రీనివాస్, గంప శ్రీనివాస్, మాధు శివరాం ప్రసాద్, గుజ్జర్లపూడి బాబురావు, కోటిరెడ్డి, సుదీప్ రెడ్డి, మేడేపల్లి రమ, శ్రీనాథ్, అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షా బాద్ లో భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యసాయి బాబా పల్లకీ సేవ





**విజయవాడ రూరల్ /జి.కొండూరు,నవంబర్ 10 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండల పరిధిలోని పూర్వపు దత్తత గ్రామమైన షా బాద్ లో పుట్టపర్తి సత్యసాయి బాబా వారి శత వర్ష జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం భక్తులు ఘనంగా పల్లకి సేవ ను నిర్వహించారు.విజయవాడ పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారి ఆధ్వర్యంలో శత వర్ష జయంతి వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి. శ్రీ సత్యసాయి బాబా మందిరం పుట్టపర్తి నుంచి నిర్వాహకులు శ్రీ సాయిబాబా వారి పాదుకలు తీసుకువచ్చి షా బాద్ గ్రామంలోని పురవీధుల లో ఊరేగించారు.ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు సాంప్రదాయ బద్ధంగా స్వామివారి పల్లకి సేవకు ఘనంగా స్వాగతం పలికారు.బిందెలతో నీళ్లుపోసి, హారతులు ఇచ్చారు. అనంతరం 25 మంది భక్తులు స్వామి వారి పాదుకలను వారి వారి ఇళ్లలోకి తీసుకువెళ్ళి హారతులిచ్చారు. సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వికలాంగులు,వయో వృద్ధులు 25 మందికి నూతన వస్త్రాలు,ప్రసాదములు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం సమితి కన్వీనర్ యన్ .వి. ఎల్ నరసింహారావు,దత్తత గ్రామాల ఇంచార్జ్ టిజేఆర్ గుప్తా , షా బాద్ గ్రామ భజన మండలి కన్వీనర్ ఎల్.కోటేశ్వరరావు, పద్దాధికారులు,సేవాదళ్ సభ్యులు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ కలెక్టరేట్ బ్రాంచ్ ప్రారంభం..



**కాకినాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ కలెక్టరేట్ ప్రాంగణం లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధునికీకరణ అనంతరం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.డి.వో మల్లిబాబు రిబ్బన్ కట్ చేసి ఆధునిక రూపంలో తీర్చిదిద్దిన కొత్త బ్లాక్‌ను ప్రారంభించారు.2003లో స్థాపించబడిన ఈ బ్రాంచ్ గత 22 సంవత్సరాలుగా ఖాతాదారుల విశ్వాసాన్ని గెలుచుకుని, నమ్మకమైన సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపును పొందింది. యూనియన్ బ్యాంక్ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఆధునికీకరణ కార్యక్రమం బ్యాంకు చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా ఆర్.డి.వో మల్లిబాబు మాట్లాడుతూ –22 ఏళ్ల క్రితం కలెక్టరేట్ అడ్మిని స్ట్రేటర్‌గా ఉన్నప్పుడు ఈ బ్రాంచ్‌ను ప్రారంభించడం జరిగిందని,నేడు అదే బ్రాంచ్‌ను ఆధునిక రూపంలో మళ్లీ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. ఖాతాదారుల విశ్వాసం, సిబ్బంది నిబద్ధత ఈ బ్యాంక్ విజయానికి బలమైన పునాదని అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం లో ఉండటం వలన ఈ బ్రాంచ్ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, వ్యాపార వేత్తలు మొదలైన వారిలో విశ్వాసపాత్రమైన బ్యాంకుగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి, ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. సిపివో శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ కలెక్టరేట్ బ్రాంచ్ ఆధునిక సదుపాయాలతో, డిజిటల్ సేవల విస్తరణతో ఖాతాదారుల నమ్మకాన్ని మరింత బలపరుస్తూ కాకినాడ ఆర్థిక ప్రగతికి సహకరించనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ జి.బి.ఆర్. నాయుడు, బ్రాంచ్ మేనేజర్ వెంకట సురేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్లు శివప్రసాద్, మాధురి, క్యాషియర్ మౌనిక, క్లర్క్ చంద్రసాగర్, డాఫ్టరీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు అభివృద్ధిలో ఐక్యమత్యంతో ఉండాలి

## -మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు యాదవ్ పిలుపు




**తాడేపల్లిగూడెం,నవంబర్ 10 (వార్తాప్రభ) :** యాదవ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యం లో తాడేపల్లి గూడెం ఎన్ఐటి ఎదురుగా ఉన్న నక్కెళ్ళ సుబ్బారావు కృష్ణవేణి ల తోటలో జరిగిన యాదవ కార్తీక వన సమారా ధన కార్యక్రమం పెద్ద ఎత్తున పండుగ వాతావరణంలో జరిగింది. ము ఖ్య అతిథిగా మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు యాదవ్ పాల్గొని యాదవులంతా ఐకమ త్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షులు నక్కెళ్ళ కృష్ణ ప్రసాద్ (తాతాజీ) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పట్టణ, వివిధ గ్రామాల యాదవులు పాల్గొన్నారు..అతిధులుగా యాదవ సంఘ నేతలు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, చింక నారాయణ యాదవ్, ఉక్కుసూరి గోపాలకృష్ణ యాదవ్, డాక్టర్ పట్నాల సత్య శ్రీనివాస్ యాదవ్, పేపేటి పెద్దిరాజు యాదవ్, గోరిపర్తి శ్రీనాథ్ యాదవ్, కాళ్ళ గోపికృష్ణ యాదవ్, వీర్ల సత్యనారాయణ యాదవ్, బోద్దాని శ్రీనివాస్ యాదవ్, నీలపాల దినేష్ యాదవ్, గొర్ల మహారాజు యాదవ్, వంక కామేశ్వరరావు యాదవ్, బంగారాజు యాదవ్, బయ్యే సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




గన్నవరం మండలంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన కందిమళ్ళరాఘవరావు కుమారుడు కందిమళ్ళ యగ్నేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా నేడు వారి ఇంటికి వెళ్లి క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం నింపిన గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ
–గన్నవరం,నవంబర్ 10 (వార్తాప్రభ) :

# యువ మేధకు చుక్కాని.. ఆర్‌టీఐహెచ్

● యువ పారిశ్రామికవేత్తను ప్రోత్సహించే సరికొత్త చొరవ

● కొత్త ఆవిష్కరణలను చేయిపట్టి నడిపిస్తున్న హబ్ ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) : యువ మేధస్సుకు చుక్కాని రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అని.. యువ పారిశ్రామికవేత్తలను చేయిపట్టి నడిపించేందుకు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఈ హబ్, స్పోక్ ద్వారా సరికొత్త చొరవ చూపడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్‌టీఐహెచ్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయగా.. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు సందర్శించారు. అయిదు స్టార్టప్‌ల వ్యాపార నమూనాలను ప్రదర్శించగా.. ఆయా స్టార్టప్‌ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్‌లు విశేషంగా కృషిచేస్తున్నాయని.. ఇగ్నైట్ సెల్ ద్వారా ఈ హబ్ కార్యకలాపాలు, అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# న్యాయవాదులపై భౌతిక దాడులకు ఖండిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ





విజయవాడ లీగల్,నవంబర్ 10 (వార్తాప్రభ) : సీనియర్ న్యాయవాది, మాజీ కృష్ణాజిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు అయిన పి గౌతమ్ రెడ్డి పై భౌతిక దాడులను ఖండిస్తూ మరియు తిరుపతి న్యాయవాది ఏ రాజశేఖర్ పై జరిగిన భౌతిక దాడులను ఖండిస్తూ ఈరోజు బెజవాడ బార్ అసోసియేషన్ మరియు కృష్ణాజిల్లాలో ఉన్న ఇతర న్యాయవాదుల సంఘాలు అందరూ కలిసి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ తను ప్రతిరోజు వాడే కారును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు పోసి తగలబెట్టారని అన్నారు. అంతేకాకుండా తన నివాసం వద్ద తనపై దాడి చేయాలన్న ఉద్దేశంతో రెక్కీ నిర్వహించినట్లు పోలీస్ రిపోర్టు ఇచ్చారని కానీ పోలీసు వారు తగు చర్యలు తీసుకోలేదని కావున ఈరోజు మరల బెజవాడ బార్ అసోసియేషన్ కి అర్జీని సమర్పించగా దానిపై న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరిస్తూ సంఘీభావం తెలియచేసినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీబీఏ ప్రెసిడెంట్ ఎ కె బాష మాట్లాడుతూ ఆఫీసు సమయం కానీ టైం లో దాడి జరిగిందని అదే ఆఫీసు టైం లో దాడి జరిగి ఉంటే ప్రాణ నష్టాలు మరియు ఆస్తి నష్టాలు ఎక్కువగా ఉండేవని దేవుని దయవల్ల ఆస్తి నష్టం మాత్రమే జరిగిందని ప్రాణనష్టం జరగలేదని అదేవిధంగా నిందితులను అరెస్టు చేసి కుట్రని చేదించే వరకు న్యాయవాది గౌతమ్ రెడ్డి కి ప్రాణహాని ఉందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వారు తగు చర్యలు తీసుకొని నిందితులను సత్వరమే పట్టుకోవాలని డిమాండ్ చేశారు. తదనంతరం న్యాయవాదులు అందరూ కలిసి కోర్టు నుంచి పాదయాత్రగా సిపి ఆఫీస్ కి వెళ్లి వారి రిపోర్ట్ ని పోలీసు వారికి సమర్పించి గౌతమ్ రెడ్డి పై దాడికి యత్నించిన వారిని పట్టుకుని బాధితునికి న్యాయం జరిగేలా చూడమని భాదితునికి న్యాయం జరిగేలా చూడమని వేడుకున్నారు.

# డా|| కాకుమాను వెంకట వేణుకు సౌత్ ఇండియా గోల్డెన్ నంది పురస్కార్ 2025 ప్రధానం




హైదరాబాద్,నవంబర్ 10 (వార్తాప్రభ) : హైదరాబాదులో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్ 2025 లో జర్నలిజం విభాగం నుంచి గోల్డెన్ నంది పురస్కారంను తెలంగాణ మొదటి సభాపతి సిరికొండ మధుసూదనాచారి మరియు ప్రముఖులు, ఫౌండేషన్ నిర్వాహకులు ఎక్స్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి కలిసి ప్రధానం చేశారు. పురస్కార గ్రహీత డాక్టర్ కాకుమాను వెంకట వేణును సిరికొండ మధు-సూదనాచారి అభినందిస్తూ పత్రికా రంగంలో ఇప్పటివరకు చేసిన కృషి ఒక ఎత్తు అయితే ఇకనుంచి మరింత బాధ్యతతో సమాజంలో మీ వృత్తి నైపుణ్యతతో ప్రత్యేకంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని సూచిస్తూ రాబోయే కాలంలో మరిన్ని పురస్కా రాలు అందుకోవాలని అన్నారు. సన్మాన గ్రహీత వేణు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షులు మరియు గ్రేటర్ టుడే జాతీయ తెలుగు దినపత్రిక నిఘా నిజం నిరంతర ప్రవాహం జాతీయ వార దినపత్రిక, కు ప్రచురణ కర్తగా, ఎడిటర్ గా సత్యా సంచార్ హిందీ జాతీయ మాస పత్రికకు సహాయ సంపాదికునిగా ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడు తూ గోల్డెన్ నంది అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నిర్వాహకులకు మరియు ము-ఖ్య అతిథులకు అతిథులకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతూ రాబోయే కాలంలో జర్నలిజంలో రేపటి తరానికి కావలసిన నాణ్యమైన వార్తా కథనాలతో ప్రజలకు మరింత చేరువగా నాయకులకు అధికారులకు ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తూ వార్త వృత్తి నైపుణ్యం పై రేపటి తరాలకు ప్రత్యేక శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) రాష్ట్ర అధ్యక్షునిగా ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# దశరథ జనార్ధన్ చేతుల మీదుగా 214 మంది లబ్ధిదారులకు కళ్ళ జోడులు పంపిణీ..



పెనుగంచిప్రోలు,నవంబర్ 10 (వార్తాప్రభ) :"సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు" అన్న శ్రీ నందమూరి తారక రామారావు స్ఫూర్తి, నేడు మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు బాటలో నడుస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ సర్వేంద్రియానం నయనం ప్రధానం! సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆనందంగా జీవించాలని, ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో గత నెల 11వ తేదీన నవాబుపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటిలోపములు గుర్తించిన 214 మందికి గత రాత్రి తొండపు దశరథ జనార్ధన్ చేతులమీదుగా లబ్ధిదారులందరికీ కళ్ళజోడులు అందజేయడం జరిగింది. జనార్ధన్ మాట్లాడుతూ నన్ను ఇంతటి వాడిగా చేసిన ఈ ప్రాంత ప్రజలకు నేను ఎంతో కొంత సేవ చేయాలనే ఆశయంతో నేను నా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయంలో సర్వేంద్రియానం నయనం ప్రధానం అని ఉచిత నేత్ర వైద్య శిబిరములను ఏర్పాటు చేసి కంటి చూపులోపములు ఉన్న వారందరికీ ఉచితముగా కళ్ళజోడులను అందజేస్తూ! అవసరమైన వారందరికీ డాక్టర్లు సూచన మేరకు శుక్లములు ఉన్న వారందరికీ శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఇప్పటికీ 1000 మందికి పైగా ఆపరేషన్లు నిర్వహించామని, మ-రల నలభై రోజుల తదుపరి వారందరినీ పరీక్ష చేసి వారందరికీ కళ్ళజోడు అందజేస్తామని తెలియజేస్తూ! మీ అందరి సహాయ సహకారాలతో ఈ అదృష్టం కలిగినందుకు సంతోషాన్ని, తెలియజేస్తున్నానని, ఇంకా జనరల్ వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తూ బిపి,షుగర్ రక్త, పరీక్షలు చేసి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేస్తున్నామని తెలియజేసినారు. ఈ వైద్య శిబిరాలను నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తామని ఇప్పటి వరకు నియోజకవర్గం లో 23 వేల మందికి వైద్య సేవలు అందించామని అందులో 13 వేల మందికి కంటి పరీక్షలు 9949 మందికి జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించామని, వారిలో కంటి పరీక్షలు చేసి కళ్ళజోడులు అవసరమైన 7329 మందికి అందించామని, ఆపరేషన్లు 2520 మంది నీ గుర్తించిన వారిలో 1058 మందికి ఆపరేషన్లు చేయించామని, 20,346 మందికి రక్త, బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేశామని ఈ అవకాశాలను ప్రజలందరూ ఉపయోగించుకొని మీఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో వాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు,నవాబుపేట సోసైటీ అధ్యక్షులు చింత వెంకటేశ్వరరావు, గోగినేని శ్రీనివాస్, జామ ఆనందరావు, నంబూరు చెన్నారావు, ఏలూరి గోపాలరావు, కసుకుర్తి దశరథ రామారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వివోఏలు పాల్గొన్నారు...

# పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి..

●ఫిర్యాదుల ఆడిట్ ను జిల్లా అధికారులు నిక్కచ్చిగా జరపాలి. ● కీలక ప్రగతి సూచికలు, నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు సాధించాలి. ● జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ






విజయవాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) : పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలని, మరింత మెరుగైన, సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ తో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అర్జీల పరిష్కారంలో విధానపరమైన లోపాలు (ప్రొసీజర్ లాప్సెస్) లేకుండా చూడాలని చెప్పారు. అర్జీల పరిష్కారం సరిగా నిర్వహించని అధికారులపై చర్యలకు వెనుకాడబోనన్నారు. ఫిర్యాదుల ఆడిటింగ్ ను నిక్కచ్చిగా చేయాలని చెప్పారు. కీలక ప్రగతి సూచికల(కే పి ఐ), నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని చెప్పారు.

**పి జి ఆర్ ఎస్ కు మొత్తం 155 అర్జీలు..** సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు మొత్తం 155 అర్జీలు అందాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖ అర్జీలు 51 ఉన్నాయి. పోలీస్ శాఖ కు 23 , పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 20, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలకు 8, డిఆర్డిఏకు 6, దేవదాయ శాఖకు 5, విద్య, గృహ నిర్మాణం, జలవనరులు, సర్వే శాఖలకు 4 చొప్పున, విభిన్న ప్రతిభవంతుల సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు 3 చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు మామిడి తోట ల్లో కార్తీక వనభోజనాల సందడి....



పెనుగంచిప్రోలు,నవంబర్ 10 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున వున్న మామిడి తోటల్లో కార్తీక మాసం ఆదివారం సందర్భంగా వెంకటప్పయ్య మామిడి తోటలో మరియు పలు మామిడి తోటల్లో కార్తీక మాసం వనభోజనాలు సందడి నెలకొంది. మహిళలు యు వ తి యు వకులుకమిటీలుగా ఏర్పడి వనభోజనాలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఉసిరి చెట్టువద్దకు చేరుకొని ప్రత్యేక పూజ లు చేసి వన భోజనాలు వండు కొన్ని సహబంతి భోజనాలు చేశారు. అనంతరం ఆటపాటలు ఆడు కొన్ని పిల్లాపపలుతోసంతోషం గా గడి పారు. దింతో మామిడి తోటల్లో పండుగ వాతావరణం నెలకొంది...

# పండ్ల అలంకరణ లో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారు.



పెనుగంచిప్రోలు,నవంబర్ 10 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు కార్తీక మాసం అలంకారాల లో భాగముగా మూడవ ఆదివారం గన్నవం గ్రామ వాస్తవ్యులు చిలకపాటి లక్ష్మి గణేష్ మరియు గోపినేనిపాలెం గ్రామ వాస్తవ్యులు కామినేని రాంబాబు అనిల్ కుమార్ ల సహకారంతో అమ్మవారికి ఆలయం లో వున్న సహ దేవతా మూర్తు లకు పలు రకాల పండ్లలంకరణ నిర్వహించడం జరిగినది. ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని స్వామి వార్లను దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉప కమీషనర్ మరియు కార్యనిర్వణాధికారి కిశోర్ కుమార్ వర్యవేక్షణ చేశారు..

# శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద మహా అన్న సమారాధన

-శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో...





కిర్లంపూడి,నవంబర్ 10 (వార్తాప్రభ) : కిర్లంపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా వైద్యనాధేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ శత చండీ రుద్రయాగ కమిటీ, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పారిస్థాయిలో మహా అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు బాదంపూడి నారాయణమూర్తి శర్మ వైద్యనాథ శర్మ సూరిబాబు శర్మలు స్వామివారికి పంచామృత అభిషేకము కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం,వేలంక, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం సుమారు వారం రోజులుగా కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విందు భోజనాన్ని తలపించే విధంగా పసందైన పిండివంటలతో భోజనాలు ఏర్పాటు చేశారు. స్వాములకు, మహిళలకు అసౌకర్యం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎస్ రామకుమార్ కార్తీక వన సమారాధన ప్రాముఖ్యతను భక్తులకు వివరించి, గత 12 సంవత్సరాలుగా అన్న సమారాధన ఎంతో ఘనంగా కొనసాగిస్తున్న కమిటీ వారిని ప్రశంసించారు. మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సహాయ సహకారాలతో 12 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో భవిష్యత్తులో కూడా ఈ వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దీనికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రత్యేక సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, యువ నాయకులు తోట తరుణ్, శరకణం వీరభద్రరావు,కాళ్ళ సత్యనారాయణ, చదలవాడ బాబి, పెంటకోట మూర్తి, పెంటకోట శ్రీరామ్, తూము కుమార్ ,బుద్ధ సాయిబాబు, వేగి రామకృష్ణ,పాముల వీర బాబు, శరకణం తాతాజీ, కిట్ట బాబు, దాడి పెద్ద బుజ్జి, తూము కుమార్, గూనూరి సందీప్, గౌతు జగన్నాథరావు, గౌతు చిన్న, కోడేల నల్లబ్బాయి, కపిలవాయి సూరిబాబు, మల్ల నాగబాబు,ఎల్లపు నానాజీ, విష్ణు, నైదాన రఘు,పెంటకోట సత్తిబాబు, అతికంశెట్టి సత్తిబాబు, సంఘన వెంకటేశ్వరరావు దిడ్డి బ్రహ్మాజీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ సన్నిధిలో ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులు



పెనుగంచిప్రోలు,నవంబర్ 10 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో ఆంధ్ర ప్రదేశ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేయగా వారికి ఆలయ అధికారులు, పూజారులు, వేద పండితులు, వేద మంత్రంతో ఆహ్వానించి అమ్మవారి దర్శనం, వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నం దిగామ ఆర్డీఓ,బాలకృష్ణ, ఆలయ ఏ ఇ ఓ జంగం శ్రీను,ఈ ఈ.డి. రమా, పిడి, తహసీల్దార్ శాంతి లక్ష్మి ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు..

# ఈ నెల 15న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

మైలవరం,నవంబర్ 10 (వార్తాప్రభ) : స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 15వ తేదీ శనివారం జాబ్ మేళ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.ఇళ్ల రవి సోమవారం ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం, జెకెసి,జిల్లా ఉపాధి కల్పన శాఖ,డిఆర్డిఏ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ జాబ్ మేళలో శివుణిక్ టెక్, విక్టర్ ఇండియన్ టెక్నికల్ సపోర్ట్, కాంసెంట్రిక్, హెట్రో లాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి ప్రముఖ కంపెనీలు వారు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాలవయస్సులోపు వారు అర్హులని, ఎంపికైన వారికి నెలకు సుమారు రూ.12వేల నుంచి 35 వేల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jobmela-naipunyam రిజిస్ట్రేషన్ లింకు నందు తమ పూర్తి వివరాలతో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ అయిన సదరు జాబ్ మేళాకు రెస్యూమ్ తో పాటు ఆధార్, సర్టిఫికెట్ నకళ్ళతో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9966090377, 9959108829, 9502757755, 8008742842 కు సంప్రదించాలని కోరారు.

# 12 వ తేది వైఎస్సార్సీపీ ర్యాలీలను జయప్రదం చేయండి

● కోటి సంతకాల తో ప్రభుత్వం కళ్ళు తెరిపించుదాం... ● వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు



ఒంగోలు ,నవంబర్ 10 (వార్తాప్రభ) : వైఎస్సార్ సీపీ అధినేత జగనన్న పిలుపు తో మెడికల్ కాలేజీ లు ను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమం విజయవంతం కోసం 12 వ తేది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో తలపెట్టిన ర్యాలీ ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ను నాయకులు ఆవిష్కరణ చేశారు. కోటి సంతకాలు సేకరణ లో భాగంగా ప్రతి నియోజకవర్గం లో 60 వేలు కు తగ్గకుండా సంతకాలు సేకరణ చేయాలని పిలుపిచ్చారు.17 మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ దురాశతో ప్రైవేట్ పరం చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని, పేద కుటుంబాల నుండి కూడా డాక్టర్లు రావడానికి అవకాశం కల్పిస్తూ జగనన్న దూరదృష్టి తో మెడికల్ కాలేజీ లు తీసుకొస్తే, వాటిని చంద్రబాబు సర్కార్ కాసులకు కక్కుర్తి పడి ప్రైవేట్ పరం చేయడం ఆపేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావ్ డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ జరిపి గవర్నర్ కు నివేదించాలని కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రజలకు అవగాహన కోసం 12 వ తేది అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో చేపట్టిన ర్యాలీ ని జయప్రదం చేయాలని కోరారు. సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షులు దుంపా చెంచి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దుంపా యల్లమందా రెడ్డి, ఎంపీటీసీ షేక్ రహంతుల్లా, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దుంపా అజయ్ రెడ్డి జిల్లా వాలంటీర్ విభాగం కార్యదర్శి తన్నీరు ఆంజనేయులు, మండల యూత్ ఉపాధ్యక్షులు కుంచాల ఆంజనేయులు, తన్నీరు మోహనరావు, ఆడకా వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్బో చిల్డ్రన్స్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కు ఎన్నికైన వందేమాతరం మూవీ




విస్సన్నపేట,నవంబర్ 10 (వార్తాప్రభ) : రెయిన్బో చిల్డ్రన్స్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కాంపిటీషన్ కు రత్నం ఫిలిం వందేమాతరం మూవీ సెలెక్ట్ అయినట్లు డైరెక్టర్ రత్నం మీడియా సమావేశంలో తెలియజేశారు. బెస్ట్ ఫిలిం బెస్ట్ డైరెక్షన్ బెస్ట్ ప్రొడ్యూసర్ బెస్ట్ టెక్నీషియన్ అవార్డులకు నామినేషన్ చేయడం జరిగింది అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 11 నుండి 14వ తేదీ వం-కు నిర్వహించే ఈ పోటీల విజేతలకు చిల్డ్రన్స్ కేటగిరీలో బాలరత్న అవార్డు అందించడం జరుగుతుందన్నారు.

# ఫస్ట్ టైం ఎమ్మెల్యేలపై మంత్రి నారా లోకేశ్ అసహనం

విజయవాడ,నవంబర్ 10 (వార్తాప్రభ) : తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన పలువురు నేతలు అవగాహనరాహిత్యంతో ప్రవర్తిస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అసహనం వ్యక్తం చేశారు. వారి తీరులో అనుభవలేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు. కొత్త ఎమ్మెల్యేలు కొంతమందికి మంచిచెడు తెలియడంలేదని, సీనియర్ ఎమ్మెల్యేలు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రులతో జరిగిన భేటీలో నారా లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తలో ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించి ఈ స్థాయికి వచ్చారనే విషయాలపై అవగాహన కల్పించాలని సీనియర్ ఎమ్మెల్యేలకు లోకేశ్ చెప్పారు. వరుస విజయాలు సాధించాలంటే లోటుపాట్లు సరిచేసుకోవాలని కొత్త ఎమ్మెల్యేలకు హితవు పలికారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించ తలపెట్టిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలని మంత్రులకు నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188